1

నవతెలంగాణ
సమగ్ర తెలుగు దినపత్రిక

నిజామాబాద్-కామారెడ్డి

ఆదివారం | ఫిబ్రవరి 18, 2024 | www.navatelangana.com

బీజేపీకి బిగ్‌షాక్

- పలువురు కాంగ్రెస్ పార్టీలో చేరిక


కాంగ్రెస్‌లో చేరిన బీజేపీ నాయకులు

నవతెలంగాణ-ఎల్లారెడ్డి(లింగంపేట్)

ఎల్లారెడ్డి మండలం బిజేపీ పార్టీ సీనియర్ నాయకులు జనార్ధన్ రెడ్డి యూత్ నాయకులు శనివారం కాంగ్రెస్ పార్టీలో చేరారు. భారతీయ జనతా పార్టీ చెందిన వడ్డేపల్లి సుభాష్ రెడ్డి ప్రధాన అనుచరుడు జనార్ధన్ రెడ్డి శనివారం ఎల్లారెడ్డి శాసనసభ్యులు మదన్ మోహన్ రావు హైదరాబాదులోని ఆయన నివాసంలో ఎల్లారెడ్డి ఎమ్మెల్యే మదన్ మోహన్ రావు ఆధ్వర్యంలో కాంగ్రెస్ పార్టీలో చేరారు. దీంతో బిజెపికి భారీ షాక్ తగిలినట్టయింది. వారికి కాంగ్రెస్ పార్టీ కండువాలు కప్పి ఆహ్వానించారు. పార్టీలో కష్టపడ్డ వారికి తగిన గుర్తింపు ఉంటుందన్నారు. పార్లమెంట్ ఎన్నికల దృష్టిలో ఉంచుకొని కష్టపడి పని చేయాలని ప్రభుత్వం చేపడుతున్న 6 గ్యారంటీలు ప్రజల్లోకి తీసుకెళ్లాలని ఆయన సూచించారు.

బాన్సువాడ డీఎస్పీగా సత్యనారాయణ


డీఎస్పీ సత్యనారాయణ

నవతెలంగాణ-నసురుల్లాబాద్

బాన్సువాడ డివిజనల్ పోలీస్ అధికారిగా సత్యనారాయణ హైదరాబాదులో డిఎస్పి ఇంటెలిజెన్స్ విభాగంలో విధులు నిర్వహించి బదిలీ ప్రక్రియలో భాగంగా శనివారం బాన్సువాడ డిఎస్పిగా సత్యనారాయణ ఉద్యోగ బాధ్యతలు చేపట్టారు. నూతన డిఎస్పీగా బాధ్యతలు స్వీకరించిన సత్యనారాయణ గారికి బాన్సువాడ డివిజన్ పరిధి పోలీస్ అధికారులు వచ్చి శుభాకాంక్షలు అభినందించారు. ఈ సందర్భంగా నూతన డి.ఎస్.పి మాట్లాడుతూ డివిజన్ పరిధిలో శాంతిభద్రతల పరిరక్షణకు పాటు పడతానని, అసాంఘిక కార్యకలాపాలు నిర్వహించే వారిపై చట్టపరమైన చర్యలు తీసుకుంటానని హెచ్చరించారు. డివిజన్ ప్రజలు పోలీసులకు సహకరించాలన్నారు.

కార్మికుల సమస్యలను

పరిష్కరించేందుకు కృషి చేయాలి

- మున్సిపల్ వర్కర్స్ అండ్ ఎంప్లాయిస్ యూనియన్ రాష్ట్ర కార్యదర్శి పాలడుగు సుధాకర్

నవతెలంగాణ-కామారెడ్డి

జిల్లా మున్సిపల్ కమిషనర్‌గా బాధ్యతలు చేపట్టిన మున్సిపల్ కమిషనర్ సుజాతను మున్సిపల్ వర్కర్స్ అండ్ ఎంప్లాయిస్ యూనియన్ నాయకులు మర్యాదపూర్వకంగా కలిసి పుష్పగుచ్ఛం అందించారు. తెలంగాణ మున్సిపల్ వర్కర్స్ అండ్ ఎంప్లాయిస్ యూనియన్ రాష్ట్ర కార్యదర్శి పాలడుగు సుధాకర్ మాట్లాడుతూ.. కామారెడ్డి జిల్లాలోని కామారెడ్డి, బాన్సువాడ, ఎల్లారెడ్డి మున్సిపాలిటీలోని నూతనంగా వచ్చిన మున్సిపల్ చైర్మన్‌లకు కామారెడ్డి జిల్లా కమిటీ తరపున మున్సిపల్ కార్మికుల సిఐటియు ఆధ్వర్యంలో పుష్ప గుచ్ఛమిచ్చి అభినందించినట్టు తెలిపారు. మున్సిపల్ కార్మికుల సమస్యలు పరిష్కారానికి నోచుకోకుండ ఉన్నాయని, మున్సిపల్ కార్మికులకు తన వేతనాలలో పీఫ్, ఈఎస్ఐ డబ్బులు కట్టవుతున్న, కార్మికుల అకౌంట్లో జమ కావడం లేదని పీఫ్, డబ్బులు కార్మికుల ఖాతాలో జమ చేయడం లేదన్నారు. నాలుగు నెలల ఏరియాస్ ఇప్పించాలని కామారెడ్డి జిల్లా కేంద్రంలో కామారెడ్డి మున్సిపల్‌కు ఆదాయం ఉన్న కేంద్రం అనేక అవకతవకలు జరుగుతున్నాయన్నారు. తక్షణమే అధికారులపై చర్యలు తీసుకోవాలని, కార్మికులకు కేటగిరి వేతనాలు అమలు చేయాలని ఇతర సమస్యలు పరిష్కరించాలని అధికారుల వేధింపులు అరికట్టాలని, పెండింగ్‌లో ఉన్న బిల్లులు వెంటనే చెల్లించాలని నూతనంగా వచ్చిన మున్సిపల్ కమిషనర్‌ను కోరారు. కార్యక్రమంలో మున్సిపల్ యూనియన్ నాయకులు రాజనర్స్, సిఐటియు జిల్లా కన్వీనర్ చంద్రశేఖర్, కొత్త నరసింహులు, సిఐటియు జిల్లా నాయకులు కామారెడ్డి మున్సిపల్ టౌన్ అధ్యక్షుడు మహబూబ్ అలీ, దీపక్, వీరయ్య, నాయకురాలు, దీవెన, గంగవ్వ, భాగ్యవా, ఇంద్ర, భూలక్ష్మి, పోషవ్వ, నీలిమ, జి.లక్ష్మి, సుజాత, విజయ, సుశీలమ్మ, లక్ష్మి, సావిత్రి, సులోచన తదితరులు పాల్గొన్నారు.


మున్సిపల్ కమిషనర్‌కు పుష్పగుచ్ఛం అందజేస్తున యూనియన్ నాయకులు

ఇసుక ఇక్కట్లు ఇంకెన్నాళ్లు..?

- రాజకీయాల జోక్యంతో నిలిచిన తరలింపు
- కుదేలవుతున్న నిర్మాణ రంగం
- గుట్టుగా అధిక ధరకు ఇసుక విక్రయం
- ధర పెరగడంతో నిర్మాణాలకు దూరంగా ఉన్న మధ్యతరగతి జీవులు
- ట్రాక్టర్ల ద్వారా తరలించుకునేందుకు అనుమతివ్వాలంటూ వేడుకోలు

నవతెలంగాణ-నసురుల్లాబాద్

రాష్ట్రంలో అధికారంలోకి వచ్చిన కాంగ్రెస్ ప్రభుత్వం ఒక్క నెలరోజుల్లోనే మేనిఫెస్టోలో చెప్పిన విధంగా హామీల అమలుకు శ్రీకారం చుట్టింది. ముఖ్యంగా ప్రభుత్వ వ్యవస్థల్లో పాతుకుపోయిన అవినీతిని రూపుమాపడానికి సీఎం కృషి చేస్తున్నట్టు అభినందలు వస్తున్నాయి. అయితే ఈ నెల రోజుల్లో ఒక్క నిర్ణయం మాత్రం విమర్శలకు గురవుతోంది. ఎందుకంటే ఈ నిర్ణయం ఎన్నో లక్షలమంది కూలీల రోజువారి బతుకు పోరాటాన్ని ఆపడమేకాదు, ప్రతినిత్యం కోట్ల రూపాయల వ్యాపార లావాదేవీలు ఆగిపోవడానికి కారణమవుతోంది. ఆ నిర్ణయమే ఇసుక తవ్వకంపై నిషేధం. ఇసుకపై కొత్త పాలసీని తీసుకురావాలని చెప్పి తవ్వకాలపై నిషేధం పెట్టారు. స్థానిక ఎమ్మెల్యే పోచారం శ్రీనివాస్ రెడ్డి, కాంగ్రెస్ పార్టీ ఇన్ ఛార్జ్ మాజీ ఎమ్మెల్యే ఏనుగు రవీందర్ రెడ్డి స్పందించి గృహావసరాలకు తహశీల్దార్, ఆర్డీఓల అనుమతితో స్థానికులకు ట్రాక్టర్ల ద్వారా ఇసుకను తోలడానికి వెసులుబాటు కల్పించాలని ఇందిరమ్మ గృహాలు కట్టుకునే వారు కోరుతున్నారు.


నిలిచిన నిర్మాణ పనులు

అయితే పలువురు అక్రమంగా ఇసుకను తీసుకొచ్చి ఎక్కువ ధరకు విక్రయిస్తుండటం గమనార్హం. గతంలో 2000 రూపాయలకు ట్రాక్టర్ ఇసుక లభిస్తుండగా.. దాని ధర ప్రస్తుతం 4000 వేలకు చేరిందని, దీంతో తాము నిర్మాణాలకు దూరంగా ఉండాల్సి వస్తుందని మధ్యతరగతి ప్రజానీకం వాపోతున్నారు.

కుదేలైన ఉపాధి కల్పనా రంగం

ఇప్పుడు దేశంలోనే వ్యవసాయ రంగం తర్వాత అతిపెద్ద ఉపాధి కల్పనా రంగం నిర్మాణ రంగమే! రియల్ ఎస్టేట్‌లో ఇప్పుడు నిర్మాణ రంగం ఓ భాగం. చిన్న చిన్న ఇళ్ళు కట్టుకునేవాళ్ళకు ట్రాక్టర్ల ద్వారా ఇసుక వస్తే సరిపోతుంది. నగరా లలో పట్టణాలలో ఇప్పుడన్నీ భారీ అపార్ట్ మెంట్లు, వాణిజ్య భవనాలు నిర్మాణంలో వున్నాయి. రియల్ఎస్టేట్‌లో గృహ సముదాయాల నిర్మాణం ఎక్కువుగా వుంటుంది. కొన్ని లక్షల మందికి వివిధ రూపాలలో ఉపాధి లభి స్తోంది. ఇసుక అనే ఒక్క పదార్థం లభించకపోవడంతో మొత్తం నిర్మాణ రంగమే స్తంభించిపోయినట్టవుతుంది.

ఇసుక లేకుంటే నిర్మాణమే ముందుకు సాగదు. ఇసుక లేకుంటే ఇటుక అవసరం లేదు, సిమెంట్, స్టీలు కొనరు. గృహ నిర్మాణ యంత్రాలకు పని వుండదు. ఇతర గృహోపకరణాల వ్యాపార లావాదేవీలు, పెయింట్లు దీనికి అనుబంధ వ్యాపారాలన్నింటిలోనూ ప్రతిష్టంభన తప్పదు.

బాన్సువాడ డివిజన్ పరిధిలో సుమారు 3 వేల ఇళ్ల నిర్మాణం పనులు సాగుతున్నాయి. ఇందులో నసురుల్లాబాద్ మండలంలోని సుమారు 315 ఇళ్లు పునాదుల దగ్గర నుంచి స్లాబ్ వరకూ వివిధ దశల్లో ఆగిపోయాయి. బీర్కూర్ మండలంలో ఈ సంఖ్య 500 వరకూ ఉంది. బాన్సువాడ పట్టణంలో వెయ్యి మంది లబ్ధిదారులకు సంబంధించిన గృహాల నిర్మాణం నిలిచిపోయింది. ప్రభుత్వ నిధులతో సంబంధం లేకుండా నిర్మించుకుంటున్న చిన్నా, పెద్ద పనులు నియోజకవర్గాల్లో 3 వేలకు పైమాటే. నిర్మాణ రంగంపై ఆధారపడిన 10 వేల మంది తాపీ పనివారు, ఐరన్ కట్టేవారు, సెంట్రింగ్ వేసేవారు, మూడు మండలాల్లో సుమారు 50 ఇటుక బట్టీలు ఉన్నాయి. ఇందులోని పని చేసే 2వేల కార్మికులకు నిత్యం వేతనాలకు డబ్బులు లేక కూలీలు పనులు లేక ఉసూరుమంటున్నారు. నియోకవర్గంలో పనులు ఆగిపోయిన విషయం గృహనిర్మాణ సంస్థ అధికారులకు నవతెలంగాణ వివరించగా వచ్చే వారంలో ఇసుక ర్యాంపులు తెరుచుకునే అవకాశం ఉందని చెప్పారు. నిర్మాణ రంగ వ్యాపారులు సైతం పనులు ఆగిపోవడంతో అసంతృప్తి చెందుతున్నారు.

జిల్లా పరిషత్ సీఈఓకు సన్మానం


జడ్పీచైర్మన్‌ను సన్మానిస్తున్న ప్రజాప్రతినిధులు

నవతెలంగాణ-దోమకొండ

కామారెడ్డి జిల్లా పరిషత్ సీఈవోగా చందర్ నాయక్ బాధ్యతలు స్వీకరించారు. శనివారం జిల్లా పరిషత్ జిల్లా పరిషత్ కార్యాలయంలో ఆయనను దోమకొండ జడ్పీటిసి తీగల తిర్మల్ గౌడ్ శాలువాతో ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో నాగిరెడ్డిపేట జడ్పిటిసి మనోహర్ రెడ్డి, లింగంపేట్ జెడ్పిటిసి శ్రీలత సంతోష్ రెడ్డి, తదితరులు ఉన్నారు.

విద్యార్థులకు అల్పాహారానికి ఆర్థిక సహాయం


విరాళం అందజేస్తున్న ప్రముఖ వైద్యులు గిరెడ్డి రవీందర్‌రెడ్డి

నవతెలంగాణ-రామారెడ్డి

మండలంలోని పోసానిపేట్ జిల్లా పరిషత్ పాఠశాలలో పదవ తరగతి చదువుతున్న విద్యార్థుల ప్రత్యేక తరగతులు నిర్వహిస్తున్న సందర్భంగా వారికి అల్పాహారం అందజేసేందుకు దాతలు ముందుకు వస్తున్నారు. విద్యార్థుల అల్పాహారం కోసం ప్రముఖ వైద్యులు గి రెడ్డి రవీందర్ రెడ్డి రూ, 15వేల రూపాయలు మాజీ సర్పంచ్ మహేందర్ రెడ్డి చేతుల మీదుగా అందజేశారు. కార్యక్రమంలో ఉపాధ్యాయులు, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

గుట్టుగా అడ్డాలు.. జోరుగా పేకాట


పేకాటరాయుళ్లను పట్టుకున్న పోలీసులు

నవతెలంగాణ-పిట్లం

మండలంలో పేకాట రాయుళ్ల జూదం రోజు రోజుకు పెరిగిపోవడంతో పోలీస్‌లకు సవాల్‌గా మారింది. మండలంలో 26 గ్రామపంచాయతీలుండగా ఎదో ఒక చోట నిత్యం పంట పొలాలు, కోళ్ల ఫారం, డాబా హోటల్‌లలో పేకాటరాయుళ్ల యథేచ్ఛగా జూదం నిర్వహిస్తు పెట్రేగిపోతు న్నారు. నాయకులు పోలీస్‌లను మచ్చిగా చేసుకుని వారిపై ఆధిపత్యం చేలాయిస్తూ పార్టీ కార్యకర్తలుగా మలుచుకొని తాము ఆడిందే ఆట పడిందే పాటగా జులుము కొనసాగించటం వల్ల పేకాట రాయిళ్లకు అడ్డాఅదుపు లేకుండా పోతోందని ఆరోపణలు వ్యక్తమవుతు న్నాయి. కాగా ఇటీవల మండలంలోని ఓ గ్రామంలో పేకాట నిర్వహిస్తున్నారని జిల్లా స్పెషల్ టాస్క్‌ఫోర్స్ పక్క సమాచారం మేరకు పేకాట స్థావరంపై దాడులు నిర్వహించారు. దాడిలో పట్టుబడిన ఒక వ్యక్తిని జిల్లా కేంద్రమునకు తరలించి అతనిని విచారించగా పోలీసులకు నెలవారీగా మామూళ్ళు చెల్లిస్తున్నామని సమాధానమివ్వడంతో టాస్క్‌ఫోర్స్ అధికారులు సమగ్ర సమాచారాన్ని సేకరించి ఇటీవల

- మండలంలో పేకాట జోరు

బదిలీపై వెళ్లిన ఎస్సై, కొందరు కానిస్టేబుల్‌లపై వేటువేసి బదిలీ చేసినట్లు మండల వాసులు ఆరోపిస్తున్నారు. కాగా నాలుగు రోజుల క్రితం మండల కేంద్రంలోని ఓ డాబా హోటల్లో పేకాట నిర్వహిస్తున్నారనే సమాచా రం మేరకు జిల్లా స్పెషల్ టాస్క్‌ఫోర్స్, సిపిఎస్ టీం, స్థానిక పోలీసుల ఆధ్వర్యంలో ధాబా హోటల్‌పై దాడులు నిర్వహించి 7మంది పేకాట ఆడుతున్న వారిని పట్టుకుని వారి నుంచి నగదు సొమ్ము, మోటార్ సైకిళ్ళు, సెల్‌ఫోన్‌లు స్వాధీనపరుచుకుని కేసు నమోదు చేసినట్లు మండల వాసుల భోగట్ట. ఇట్టి కేసు మరువకముందే మండలంలోని తిమ్మానగర్ గ్రామంలో పేకాట నిర్వహిస్తున్నారనే సమాచారం మేరకు స్థానిక పోలీసులు దాడులు నిర్వహించి పేకాటరాయులను అదుపులోకి తీసుకొని వారిపై కేసు నమోదు చేశారు. పేకాట స్థావరాలపై దాడులు నిర్వహిస్తూ పేకాట రహిత మండలంగా తీర్చి దిద్దాలని మండల ప్రజలు కోరుచున్నారు.

ఆలయ గద్దె కూల్చివేత

- అడవిలో ఉందని ఫారెస్ట్‌శాఖ చర్యలు
- అనుమతి తీసుకొని నిర్మించాం : గిరిజనులు
- బీట్ ఆఫీసర్ కంట్లో కారం కొట్టిన గిరిజనులు

నవతెలంగాణ-రామారెడ్డి

అడవిలో శీతల దేవుని గద్దెను నిర్మించారని, గద్దెనిర్మానాన్ని ఫారెస్ట్ అధికారులు కూల్చేశారు. దీంతో కోపోద్రిక్తులైన గిరిజనులు అటవీ అధికారులను అడ్డుకోవడంతో ఉద్రిక్తత నెలకొంది. ఈ ఘటన కామారెడ్డి జిల్లా రామారెడ్డి మండలంలోని గోకుల్ తండా గ్రామపంచాయతీలో శనివారం చోటు చేసుకుంది. వివరాల్లోకి వెళ్తే.. జీపీ పరిధిలో గత మూడు సంవత్సరాల నుండి ఊరుకు ఆనుకొని, అడవి భూమిలో ఓ చెట్టు కింద శీతల దేవుని ఆలయం ంది. ఈనెల ఒకటో తేదీన నుండి నాలుగు రోజులు ఫారెస్ట్ సిబ్బందికి సమాచారం అందించి గద్దెను నిర్మించామని గిరిజనులు తెలిపారు. పండగ కూడా చేసినట్లు గిరిజనులు వెల్లడించారు. అయితే శనివారం సాయంత్రం గద్దెను గునుపాలతో అడవి శాఖ సిబ్బంది కూల్చివేశారు. దీంతో గిరిజనులు ఆగ్రహించి బీట్ ఆఫీసర్ శ్రీధర్‌పై కారం తో దాడి చేశారు. కొంతసేపు ఉద్రిక్తత నెలకొనడంతో పోలీసులు రంగ ప్రవేశం చేసి ఇరువర్గాలను శాంతింప చేశారు. సెక్షన్ ఆఫీసర్ జయను వివరణ కోరగా గత రెండు రోజుల నుండి సమావేశాలు, కోర్టు పనులపై వెళ్లటంతో, గిరిజనులు అక్రమంగా గద్దె నిర్మించారని, కట్టెలను తొలగించి, సిబ్బంది గుణపంతో కూల్చారని, గిరిజనులు దాడి చేయడంతో, స్థానిక పోలీస్ స్టేషన్లో ఫిర్యాదు చేసినట్లు ఆమె తెలిపారు.


ఫారెస్ట్ అధికారులు కూల్చిన గద్దెను చూపుతున్న స్థానికులు

కోర్టులను ప్రారంభించిన హైకోర్టు న్యాయమూర్తి


న్యాయమూర్తికి పుష్పగుచ్ఛం అందజేస్తున్న కలెక్టర్, పోలీస్ ఉన్నతాధికారి

నవతెలంగాణ-కంఠేశ్వర్

కోర్టులను ప్రారంభించేందుకు విచ్చేసిన రాష్ట్ర హైకోర్టు న్యాయమూర్తి జస్టిస్ ఎస్.తుకారామ్‌కు శనివారం జిల్లా ఉన్నతాధికారులు ఆయనకు ఘన స్వాగతం పలికారు. జిల్లాకు కొత్తగా రెండు సివిల్ కోర్టులు మంజూరయ్యాయి. కొత్తగా ఏర్పాటైన అడిషనల్ సీనియర్ సివిల్ జడ్జి(అదనపు అసిస్టెంట్ సెషన్స్ జడ్జి), ఐదో అదనపు జూనియర్ సివిల్ జడ్జి(ఐదో అదనపు జ్యుడీషియల్ మేజిస్ట్రేట్ ఆఫ్ ఫస్ట్ క్లాస్) కోర్టులను హైకోర్టు న్యాయమూర్తి ఎస్.తుకారాం జిల్లా కోర్టుల భవన సముదాయంలో ప్రారంభించారు. ముందుగా ఆయన స్థానిక రోడ్లు, భవనాల శాఖ అతిథి గృహం వద్దకు చేరుకోగా, జిల్లా జడ్జి కె.సునీత, కలెక్టర్ రాజీవ్‌గాంధీ హనుమంతు, అదనపు కలెక్టర్ కిరణ్ కుమార్, అదనపు డీసీపీ జయరాం, ఆయా శాఖల జిల్లా అధికారులు, న్యాయశాఖ అధికారులు, న్యాయవాదులు, బార్ అసోసియేషన్ ప్రతినిధులు మర్యాదపూర్వకంగా కలిసి పూల మొక్కలు అందించి స్వాగతం పలికారు. అనంతరం జిల్లా జడ్జి, కలెక్టర్, అదనపు కలెక్టర్లతో హైకోర్టు న్యాయమూర్తి అతిథి గృహంలో కొద్దిసేపు భేటీ అయ్యారు. అంతకు ముందు ఆయన పోలీసుల నుండి గౌరవ వందనం స్వీకరించారు.

సృజనాత్మక పోటీల్లో

రాష్ట్రస్థాయికి మోడల్ స్కూల్ విద్యార్థి ఎంపిక

నవతెలంగాణ-సదాశివనగర్

సృజనాత్మక పోటీలలో సదాశివనగర్ మోడల్ స్కూల్ విద్యార్థి పెయింటింగ్ విభాగంలో లక్ష్మీప్రసన్న జిల్లాస్థాయిలో అత్యుత్తమ ప్రతిభ కనబరిచి రాష్ట్ర స్థాయికి ఎంపికైనట్లు ప్రిన్సిపాల్ భానుమతి తెలిపారు. జాతీయ సైన్స్ దినోత్సవం సందర్భంగా కామారెడ్డిలో నిర్వహించిన పోటీలలో ఎంపికైందన్నారు. అదేవిధంగా జిల్లా స్థాయిలో సంజన ఉపన్యాస పోటీలలో కీర్తి కవిత్వ పోటీలలో ప్రత్యూష పాటల పోటీలలో రాణించారని తెలిపారు.

సైన్సు టాలెంట్స్ టెస్ట్‌కు జిల్లా స్థాయికి ఎంపిక

సదాశివనగర్ మండల కేంద్రంలో నిర్వహించిన సైన్స్ టాలెంట్‌లో మోడల్ స్కూల్‌కు చెందిన హెచ్ పృథ్వీరాజు జి రుచితా జిల్లా స్థాయికి ఎంపికైనట్లు ప్రిన్సిపాల్ భానుమతి తెలిపారు. వీరికి గైడు టీచర్లుగా వ్యవహరించిన రాజేందర్, అరవింద్, వాసవిని అభినందించారు. ఈ కార్యక్రమంలో అధ్యాపకులు రాజశేఖర్, దశరథ్, చిత్ర, అనిత, నీరజ, లింగమయ్య పాల్గొన్నారు.

పలువురిని పరామర్శించిన మాజీ విప్


బాధిత కుటుంబాలను పరామర్శిస్తున్న మాజీ విప్

నవతెలంగాణ-రామారెడ్డి

మండలంలోని పలువురు కుటుంబాలను మాజీ ప్రభుత్వ విప్పు గంప గోవర్ధన్ శనివారం పరామర్శించారు. జగదాంబ తండా మాజీ సర్పంచ్ రాజు నాయక్ అనారోగ్యంతో చికిత్స పొందగా, రెడ్డి పేట లో రవి గౌడ్ మృతి చెందగా, మద్దికుంటలో బి ఆర్ ఎస్ గ్రామ అధ్యక్షులు గజ్జల శంకర్ తల్లి మృతి చెందగా కుటుంబాలను పరామర్శించి, ప్రగాఢ సానుభూతిని తెలిపారు. పలు కుటుంబాలకు ఆర్థిక సహాయాన్ని అందజేశారు. బాధిత కుటుంబాలకు అండగా ఉంటానని భరోసా కల్పించారు. కార్యక్రమంలో స్థానిక ఎంపీపీ నా రెడ్డి దశరథ్ రెడ్డి, బి ఆర్ ఎస్ మండల ప్రధాన కార్యదర్శి సలావత్ బుచ్చిరెడ్డి, నాయకులు పరమేష్, తోట రాజు, వడ్ల లక్ష్మయ్య, కామెల్ల నరేందర్, పరమేష్, తదితరులు ఉన్నారు.

గ్రామీణ ఆవిష్కరణలు.. విప్లవాత్మకం

నవతెలంగాణ-నిజామాబాద్‌సిటీ

క్షేత్రస్థాయిలో ఉపయోగపడేలా వినూత్న ఆవిష్కరణల ప్రదర్శన తెలంగాణ స్టేట్ ఇన్నోవేషన్ సెల్ (టీఎస్ఐసి) ఆధ్వర్యంలో, నేషనల్ బ్యాంక్ ఫర్ అగ్రికల్చర్ అండ్ రూరల్ డెవలప్‌మెంట్ (నాబార్డు)తోడ్పాటుతో 'వన్ డిస్ట్రిక్ట్-వన్ ఎగ్జిబిషన్' (ఓడిఓఈ') పేరిట శనివారం నిజామాబాద్ జిల్లా కేంద్రంలోని రాజీవ్ గాంధీ ఆడిటోరియంలో నిర్వహించిన ప్రదర్శన విజయవంతమైంది. ఉదయం 10.30 గంటల నుంచి మధ్యాహ్నం 2 గంటల వరకు కొనసాగిన ఈ ప్రదర్శనను జిల్లా వ్యవసాయ అధికారి(డిఏఓ) వాజిద్ హుస్సేన్ లాంఛనంగా ప్రారంభించారు. వ్యవసాయం, గ్రామీణాభివృద్ధిలో రైతులు, వాటాదారుల ప్రయోజనం కోసం వారి విస్తరణను సులభతరం చేయడం ఈ కార్యక్రమం ముఖ్య ఉద్దేశ్యమని డీ.ఏ.ఓ తెలిపారు. గ్రామీణ అట్టడుగు ఆవిష్కరణల కోసం మార్కెట్‌ను ఏర్పాటు చేయడం కస్టమర్ ఎంగేజ్‌మెంట్, మాన్యుఫ్యాక్చరింగ్, మార్కెటింగ్, వాల్యూ చైన్ డెవలప్‌మెంట్ వంటి వివిధ అంశాలపై దృష్టి సారించడంతో, ఈ ఎగ్జిబిషన్ లబ్ధిదారులకు వినూత్న పరిష్కారాలను అన్వేషించడానికి, వాటిని అవలంబించడానికి ఆస్కారం కల్పించిందని అన్నారు. కాగా, రైతులు, విద్యార్థులు, రైతు ఉత్పత్తిదారుల సంస్థలు (ఎఫ్‌పిఓలు), స్వయం సహాయక బృందాలు, స్థానికులు, ఔత్సాహికులు పెద్ద సంఖ్యలో తరలివచ్చి, క్షేత్రస్థాయిలో ఉపయుక్తంగా నిలిచే వివిధ వినూత్న ఆవిష్కరణలను తిలకించారు. వాటి పనితీరు గురించి ఆవిష్కర్తలను వివరాలు అడిగి తెలుసుకున్నారు. విప్లవాత్మకమైన గ్రామీణ ఆవిష్కరణలు ప్రదర్శించడానికి ఈ కార్యక్రమం చక్కటి వేదికగా నిలిచింది. వ్యవసాయం, నీటిపారుదల, వ్యర్థాల నిర్వహణ, పాడి పరిశ్రమ, గ్రామీణాభివృద్ధి తదితర అంశాలలో క్షేత్రస్థాయిలో ఎదురయ్యే సవాళ్లను పరిష్కరించేందుకు, మార్కెట్‌కు సిద్ధంగా ఉన్న, తక్కువ-ధర ఆవిష్కరణలను ప్రదర్శించడానికి 30 మంది పల్లె సృజన, ఆవిష్కర్తలు పోటీ పడ్డారు. రైతులు, వ్యవసాయ, అనుబంధ కార్మికులకు శారీరక శ్రమను తగ్గించడం, తక్కువ-ధర, స్థిరమైన పరిష్కారాలు, ఆవిష్కర్తలకు మార్కెటింగ్ సౌలభ్యం, వ్యాపార అవకాశాలపై ఈ కార్యక్రమంలో అవగాహన కల్పించారు. ఈ ప్రదర్శన ఆవిష్కర్తలు-లబ్ధిదారుల మధ్య విలువైన సంబంధాలను సులభతరం చేయటమే కాక, రైతులు, స్థానిక సంఘాలు ఎదుర్కొంటున్న రోజువారీ సవాళ్లను పరిష్కరించడానికి, వినూత్న పరిష్కారాలను స్వీకరించి అమలు చేయడంపై చర్చలను ప్రోత్సహించాయి. కార్యక్రమంలో ఈడీఎం కార్తీక్, టీఎస్ఐసీ పీ.ఆర్.మేనేజర్ బుద్ధవరపు వాణి, వ్యవసాయ, అనుబంధ శాఖల అధికారులు తదితరులు పాల్గొన్నారు.


ప్రదర్శన తీరును వివరిస్తున్న దృశ్యం

నవతెలంగాణ
సమగ్ర తెలుగు దినపత్రిక
నిజామాబాద్
2
ఆదివారం | ఫిబ్రవరి 18, 2024 | www.navatelangana.com

తహసీల్దార్‌ను సన్మానించిన దళిత నాయకులు


తహసీల్దార్‌కు సన్మానం

నవతెలంగాణ-కోటగిరి

కోటగిరి తహసీల్దార్‌గా బాధ్యతలు చేపట్టిన సునీతను దళిత ఐక్య కార్యచరణ కమిటీ ఆధ్వర్యంలో శనివారం ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో మాల మహానాడు మండల అధ్యక్షులు మీర్జాపూర్ సాయన్న, ఎంఆర్పిఎస్ బాన్సువాడ నియోజకవర్గ ఇన్చార్జి లాలయ్య, బేగారి రాములు, కన్నం సాయిలు, కొత్తపల్లి సైదయ్య, పాల గంగారాం, జంగం సాయిలు, గుంటూరు శ్రీను, బేగరి మారుతి పాల్గొన్నారు.

నూతన తహసీల్దార్‌కు సన్మానం


తహసీల్దార్‌ను సన్మానిస్తున్న నాయకులు

నవతెలంగాణ-బోధన్

సాలూర మండలానికి బదిలీపై నూతనంగా ఉద్యోగ బాధ్యతలు చేపట్టిన తహసీల్దార్ రమేష్‌ను సాలురా మండల నాయకులు శనివారం ఘనంగా సన్మానించారు. కార్యక్రమంలో సొసైటీ చైర్మెన్ అల్లె జనార్ధన్, ఎంపీటీసీ కండెల సవిత, ఐడీసీఎంఎస్ డైరెక్టర్ రాజాగౌడ్, మాజీ వార్డు సభ్యులు సాయిలు, గ్రామస్తులు సురేష్ పటేల్, కేజీ గంగారాం, బండే శివరాజ్, కన్నె రమేష్, మోహన్ తదితరులు పాల్గొన్నారు.

బోధన్ నిజాంషుగర్ ఫ్యాక్టరీని మూసివేసిన ఘనత బీఆర్ఎస్‌దే

- త్వరలో ఫ్యాక్టరీ సందర్శనకు కమిటీ సభ్యుల రానున్నారు
- మాజీమంత్రి సుదర్శన్‌రెడ్డి

నవతెలంగాణ-బోధన్

బోధన్ నిజాంషుగర్ ఫ్యాక్టరీని మూసివేసిన ఘనత బీఆర్ఎస్ పార్టీదేనని బోధన్ ఎమ్మెల్యే, మాజీ మంత్రి పొద్దుటూరు సుదర్శన్‌రెడ్డి అన్నారు. శనివారం బోధన్ పట్టణంలో నిర్వహించిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్ర సాధన కోసం జరిగిన ఉద్యమంలో ప్రత్యేక రాష్ట్రం ఏర్పడితే నిజాంషుగర్ ఫ్యాక్టరీని తెలంగాణ ప్రభుత్వ హయాంలోనే నడిపిస్తామని చెప్పిన మాజీ సీఎం కేసీఆర్, ఎమ్మెల్సీ కల్వకుంట్ల కవిత ఉన్న ఫ్యాక్టరీని మూసేశారని ఆయన మండిపడ్డారు. అధికారం చేతుల్లోకి


మాట్లాడుతున్న సుదర్శన్‌రెడ్డి

రాగానే వారు ఇచ్చిన హామీని మర్చిపోయారని అన్నారు. ప్రభుత్వ ప్రైవేటు రంగంలో నడుస్తున్న చక్కెర కర్మాగారాన్ని అధికారం వచ్చిన వెంటనే పూర్తిగా మూసి వేయించారని అన్నారు. జాయింట్ వెంచర్‌లో నడుస్తున్న కర్మాగారంపై ఎమ్మెల్సీ కవితకు చిత్తశుద్ధి లేకపోవడం వల్లే పూర్తిగా మూసి వేయించారని వివరించారు. రైతులు కోరితే కర్మాగారాన్ని పునఃప్రారంభించడానికి తాము సిద్ధంగా ఉన్నామని అన్నారు. కర్మాగారం ప్రారంభానికి అవసరమైన విధివిధానాల రూపకల్పన కోసం సమీక్షలు జరుపుతున్నామని వివరించారు. రాష్ట్ర పరిశ్రమల శాఖ మంత్రి శ్రీధర్‌బాబు నేతృత్వంలో ప్రభుత్వం వేసిన కమిటీ త్వరలో బోధన్ పట్టణంలోని చక్కెర కర్మాగారాన్ని పరిశీలిస్తుందని అన్నారు. సమావేశంలో మాజీ ఎంపీపీ గంగాశంకర్, నాయకులు పాషా మొయినుద్దీన్, తూము శరత్‌రెడ్డి తదితరులున్నారు.

అబాకస్‌లో సత్తాచాటిన లిల్లీపుట్ విద్యార్థుల



ప్రశంసాపత్రాలతో విద్యార్థులు

నవతెలంగాణ-ఆర్మూర్

పట్టణంలోని లిల్లీపుట్ పాఠశాల విద్యార్థులు అబాకస్‌లో సత్తా చాటారు. ఈ కార్యక్రమంలో భాగంగా పాఠశాలలో జిల్లా స్థాయిలో అబాకస్ పరీక్షలో ఆరాధ్య, హేమంత్, శిరీష్, శ్రీనిత, హరిణి, శ్రేష్ఠ, శబరిష్ జిల్లా స్థాయిలో ఎంపికైనట్టు పాఠశాల కరస్పాండెంట్ రామకృష్ణ, ప్రిన్సిపాల్ దాస్ శనివారం తెలిపారు. ఈ సందర్భంగా జిల్లా కేంద్రంలో డీఈవో దుర్గాప్రసాద్ ఉత్తీర్ణులైన వారికి సర్టిఫికెట్, బహుమతులు అందజేశారు. హేమంత్, శిరీష్ స్టేట్ లెవెల్‌లో ఎంపికైనట్టు వివరించారు. ఈ సందర్భంగా పాఠశాల కరస్పాండెంట్ రామకృష్ణ మాట్లాడుతూ తమ పాఠశాలలోని విద్యార్థి హేమన్, శిరీష్ స్టేట్ లెవెల్‌కి సెలెక్ట్ కావడం చాలా సంతోషకరంగా ఉందని తెలిపారు. కార్యక్రమంలో టీచర్లు సృజన, తదితరులు పాల్గొన్నారు.

శ్రీ వెంకటేశ్వర హైస్కూల్లో ఘనంగా సరస్వతి దేవి 23వ వార్షికోత్సవం


ప్రత్యేక పూజలు చేస్తున్న ఉపాధ్యాయులు, విద్యార్థులు

నవతెలంగాణ-బాల్కొండ

మండల కేంద్రంలోని శ్రీ వెంకటేశ్వర హైస్కూల్లో ప్రతిష్ఠించిన సరస్వతి దేవి విగ్రహ ప్రతిష్ఠాపన 23వ వార్షికోత్సవ వేడుకలు శనివారం అత్యంత వైభవంగా జరిగాయి. పాఠశాల యాజమాన్యం ఆధ్వర్యంలో పట్టుచీర బంగారు నగలతో అమ్మవారిని అందంగా అలంకరించి అభిషేకాలు అర్చనలు చేశారు. ఈ సందర్భంగా విద్యార్థులు అమ్మవారిని దర్శించుకుని ప్రత్యేక పూజలు చేశారు. అనంతరం అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. కరస్పాండెంట్ కే రామలక్ష్మి, ప్రధానోపాధ్యాయులు కె.సుబ్బారెడ్డి, మదర్‌థెరిస్సా హైస్కూల్ ప్రధానోపాధ్యాయులు కే నరసింహారెడ్డి, బాల్కొండ మాజీ సర్పంచ్ తౌటు గంగాధర్, పలువురు అధికారులు ఈ వేడుకల్లో పాల్గొన్నారు.

కళ్యాణ మండప నిర్మాణానికి భూమిపూజ


పనులు ప్రారంభిస్తున్న ఎమ్మెల్యే

నవతెలంగాణ-ఎడపల్లి

మండలంలోని జానకంపేట్ గ్రామ శివారులో గల శ్రీ లక్ష్మీనరసింహస్వామి ఆలయ ఆవరణంలో బోధన్ ఎమ్మెల్యే పొద్దుటూరి సుదర్శన్‌రెడ్డి కళ్యాణ మండప నిర్మాణానికి భూమిపూజ నిర్వహించారు. రూర్బన్ పథకం గతంలో కేటాయించిన నిధులు రూ.కోటి రూపాయలతో కళ్యాణ మండప నిర్మాణ పనులు ప్రారంభించినట్టు ఆయన తెలిపారు. అనంతరం శ్రీ లక్ష్మి నరసింహ స్వామి జాతర ఉత్సవాలలో భాగంగా ఆలయంలోని స్వామివారికి ఎమ్మెల్యే ప్రత్యేక పూజలు నిర్వహించారు. జాతర ఉత్సవాలకు వచ్చే భక్తులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా మౌలిక సౌకర్యాలు కల్పించాలని దేవాదాయ ధర్మాదాయ శాఖ ఈవో వేణును ఆదేశించారు. ఆయన వెంట ఎడపల్లి కాంగ్రెస్ పార్టీ మండలాధ్యక్షులు పులి శ్రీనివాసరావు, జిల్లా నాయకులు బిల్లా రామ్మోహన్, బొబ్బిలి శ్రీనివాస్, ఎస్సీ సెల్ జిల్లా అధ్యక్షులు ఈరెంటి లింగం, జైతాపూర్ సహకార సంఘం అధ్యక్షులు కరటూరి సత్యనారాయణ, ఆలయ కమిటీ జూనియర్ అసిస్టెంట్ రఘు, జిల్లా పరిషత్ ఉపాధ్యక్షురాలు రజితా ఎల్లయ్యయాదవ్, ఆలయ కమిటీ పాలకవర్గం, కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు, కార్యకర్తలు, అధికారులు తదితరులు పాల్గొన్నారు.

కులగణన నిర్ణయంతో బీసీలకు త్వరగా న్యాయం చేయండి

నవతెలంగాణ-నిజామాబాద్ సిటీ

బీసీలను బలోపేతం చేయడానికి తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం తీసుకున్న 'కులగణన నిర్ణయం'తో బీసీలకు త్వరగా న్యాయం జరిగేలా చూడాలని జాతీయ బీసీ సంక్షేమ సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి ఎనుగందుల మురళి ఒక ప్రకటనలో తెలిపారు. గత రాష్ట్ర ప్రభుత్వం తెలంగాణలో ఉన్న జనాభాలో బీసీలు ఎంతమంది ఉన్నారు. ఎన్ని రకాల కులాల వారు ఉన్నారు, వారు ఏ వృత్తులలో పనిచేస్తున్నారనే అంశాలపైన గత ప్రభుత్వం 'సమగ్ర కుటుంబ సర్వే' నిర్వహించిన విషయం తెలిసిందేనని, దానిని రాష్ట్ర ప్రభుత్వం పరిగణలోకి తీసుకొని, బీసీలకు తొందరగా న్యాయం చేకూరేలా చూడాలని కోరారు. దాని ద్వారా ఇప్పుడున్న ప్రభుత్వానికి కొంత సులభతరమవుతూనే, బీసీలకు తొందరగా న్యాయం జరిగే అవకాశం ఉంటుందని పేర్కొన్నారు. ఆ సర్వేను కూడా పరిగణలోకి తీసుకొని బీసీలకు, విద్యా ఉద్యోగ, ఉపాధి అవకాశాలు పెరిగే విధంగానూ బీసీలకు తొందరగా న్యాయం చేయాలని కోరారు.

'జీవన నైపుణ్యాలు, మానసిక ఆరోగ్యం'పై శిక్షణ

నవతెలంగాణ-కమ్మర్‌పల్లి/కంఠేశ్వర్

మండల కేంద్రంలోని కస్తూర్బాగాంధీ బాలికల విద్యాలయంలో విద్యార్థినిలకు జీవన నైపుణ్యాలు, మానసిక ఆరోగ్యం-మార్గదర్శక శిక్షణ కార్యక్రమం శనివారం నిర్వహించారు. ఐసిడిఎస్ భీంగల్ ప్రాజెక్టు పరిధిలోని కమ్మర్‌పల్లి కస్తూర్బా గాంధీ బాలికల విద్యాలయంలో మహిళా శిశు దివ్యాంగుల, వయోవృద్ధుల శాఖ ఆధ్వర్యంలో బేటి బచావో, బేటి పడావో పథకంలో భాగంగా ఈ శిక్షణ కార్యక్రమాన్ని ఏర్పాటు చేశారు. ఈ శిక్షణ కార్యక్రమానికి ఐసిడిఎస్ భీంగల్ ప్రాజెక్టు ఏసీడీపీఓ జ్ఞానేశ్వరి, బాలల పరిరక్షణ అధికారి నెగెల్లి బాబు ముఖ్య అతిథిగా పాల్గొని మాట్లాడారు. ఈ శిక్షణ కార్యక్రమానికి ఏఆర్ ఎడ్యుకేషన్ ప్రిన్సిపాల్ సెక్రెటరీ, సైకాలజిస్ట్ కె.సునీత విచ్చేసి విద్యార్థినిలకు జీవన నైపుణ్యాల గురించి, మానసిక ఆరోగ్య పరిస్థితుల గురించి వివరించారు. వివిధ ఆక్టివిటీస్ ద్వారా మానసిక ఒత్తిడిని ఎలా కంట్రోల్ చేసుకోవాలి, పరీక్ష సమయంలో నేర్చుకున్న దానిని ఎలా ప్రజెంట్ చేయాలనే విషయాలపై విద్యార్థినిలకు సవివరంగా తెలియజేశారు. కార్యక్రమంలో ఐసిడిఎస్ ప్రాజెక్టు మండల పర్యవేక్షకురాలు సరస్వతి, అంగన్వాడీ టీచర్స్ యమున, దివ్య, మంజుల, జమున, మహిళా సాధికారత కేంద్రం నిజామాబాద్ జెండర్ స్పెషలిస్ట్ సౌమ్య, జెండర్ స్పెష లిస్ట్ కవిత, క 'స్తూర్బా గాంధీ బాలికల విద్యా లయం ప్రత్యేక అధికా రిని గంగామణి, ఉ పా ధ్యాయ బృందం, విద్యార్థినిలు, తదిత రులు పాల్గొన్నారు.


కమ్మర్‌పల్లి : అవగాహన కల్పిస్తున్న అధికారులు

కంఠేశ్వర్ : మహిళా శిశు దివ్యాంగుల వయో వృద్ధుల శాఖ ఆధ్వర్యంలో బేటి బచావో బేటి పడవో పథకంలో భాగంగా జీవన నైపుణ్యాలు మానసిక ఆరోగ్యం మార్గదర్శక శిక్షణ కార్యక్రమం నిజామాబాద్ అర్బన్ ప్రాజెక్ట్ పరిధిలో తెలంగాణ మైనారిటీ రెసిడెన్షియల్ గర్ల్స్ స్కూల్ అండ్ జూనియర్ కాలేజ్‌లో గల విద్యార్థినిలకు ఏర్పాటు చేసినట్టు తెలిపారు. ఈ శిక్షణ కార్యక్రమానికి ఏ.ఆర్.ఎడ్యుకేషన్ ప్రిన్సిపాల్ సెక్రెటరీ, సైకాలజిస్ట్ టి.శిరీష విచ్చేసి విద్యార్థినిలకు జీవన నైపుణ్యాల గురించి మానసిక ఆరోగ్య పరిస్థితుల గురించి వివిధ ఆక్టివిటీస్ ద్వారా వారి స్ట్రెస్ ఎలా కంట్రోల్ చేసుకోవాలి, పరీక్ష సమయంలో నేర్చుకున్న దానిని ఎలా ప్రజెంట్ చేయాలనే విషయాల గురించి, సెల్ఫ్ అవేర్‌నెస్, కమ్యూనికేషన్ స్కిల్స్‌లో మి టూ మి, మిటూ అదర్స్, వెర్బల్ కమ్యూనికేషన్, నాన్ వెర్బల్ కమ్యూనికేషన్‌ల గురించి వివరించారు. కార్యక్రమంలో డిహెచ్‌ఈడబ్ల్యూ జిల్లా మిషన్ కోఆర్డినేటర్ స్వప్న, స్పెషలిస్ట్ ఇన్ ఫైనాన్స్ లిటరసీ పుష్ప, ఇన్స్టిట్యూట్ ప్రిన్సిపాల్ ఫెభా క్రిస్టినా, సిబ్బంది, విద్యార్థినిలు 320మంది తదితరులు పాల్గొన్నారు.

విద్యుత్ ప్రిపెయిడ్ మీటర్ ఆలోచన విరమించుకోవాలి



వినతిపత్రం అందజేస్తున్న సీపీఐ నాయకులు

నవతెలంగాణ-నిజామాబాద్ సిటీ

కేంద్ర ప్రభుత్వం తేనున్న విద్యుత్ ప్రిపెయిడ్ మీటర్ల ఆలోచనలను విరమించుకోవాలని సిపిఐ నాయకులు డిమాండ్ చేశారు. వర్ని చౌరస్తాలో గల జిల్లా విద్యుత్ కేంద్ర కార్యాలయంలో పిఒ పోశెట్టికి సీపీఐ ఆధ్వర్యంలో వినతిపత్రం సమర్పించారు. ఈ సందర్భంగా సిపిఐ జిల్లా కార్యదర్శి పి.సుధాకర్ మాట్లాడుతూ కేంద్రంలో అధికారంలో ఉన్నటువంటి బిజెపి ప్రభుత్వం దేశంలో ఉన్న విద్యుత్ వినియోగదారులందరికీ ప్రీపెయిడ్ మీటర్లను ఏర్పాటు చేసి, నెట్వర్క్‌లోకి తేవాలని, స్మార్ట్‌మీటర్లు బిగించాలని, ప్రస్తుతమున్న కరెంటు మీటర్లన్నీ తొలగించి మరింత వినియోగదారులపై భారం వేస్తూ, స్మార్ట్ మీటర్లు తెచ్చి ప్రీపెయిడ్ పద్ధతి ద్వారా విద్యుత్ సరఫరా చేయాలని, ఆలోచన చేస్తుందని తెలిపారు. తద్వారా పాలక ప్రభుత్వాలు ఎప్పుడు యూనిట్ రేట్లు పెంచుతారో తెలియని పరిస్థితి వస్తుందని వివరించారు. అందుకు కరెంట్ ప్రీపెయిడ్ మీటర్ల ఆలోచన ఉపసంహరించుకోవాలని డిమాండ్ చేశారు. కార్యక్రమంలో సిపిఐ నిజామాబాద్ అర్బన్ నియోజకవర్గ కార్యదర్శి వై.ఓమయ్య, సిపిఐ జిల్లా నాయకులు పి.రంజిత్, హనుమాన్లు, సురేష్, రాధాకుమార్ పాల్గొన్నారు.

నారాయణ విద్యార్థిని శ్రీనిధికి అభినందన


చిన్నారిని అభినందిస్తున్న కలెక్టర్

నవతెలంగాణ-నిజామాబాద్‌సిటీ

చిన్న వయసులో ఇండియన్ బుక్ ఆఫ్ రికార్డు సాధించడం అభినందనీయమని జిల్లా కలెక్టర్ రాజీవ్ గాంధీ హనుమంతు, నిజామాబాద్ జిల్లా విద్యాశాఖ అధికారి దుర్గాప్రసాద్ అన్నారు. నిజామాబాద్ నగరానికి చెందిన నారాయణ పాఠశాల విద్యార్థిని శ్రీనిధిని జిల్లా కలెక్టర్ రాజీవ్‌గాంధీ హనుమంతు, డీఈవో దుర్గాప్రసాద్ అభినందించారు. శనివారం జిల్లా కలెక్టరేట్‌లోని తన చాంబర్లో నిజామాబాద్ జిల్లా కలెక్టర్ రాజీవ్‌గాంధీ హనుమంతు, నిజామాబాద్ జిల్లా విద్యాశాఖ అధికారి దుర్గాప్రసాద్ విద్యార్థిని శ్రీనిధిని అభినందించి ఇండియన్ బుక్ ఆఫ్ రికార్డును వారి చేతుల మీదుగా అందజేశారు. సుభాష్‌నగర్‌లోని నారాయణ పాఠశాలకు చెందిన శ్రీనిధి పిపి-1 విద్యార్థిని, పిన్న వయసులోనే 28 భారతీయ రాష్ట్రాల రాజధానులు, 9 జాతీయ చిహ్నాలు, ఐదు జ్ఞానేంద్రియాలు, గాయత్రి మంత్రం, గణితంలో రెండో ఎక్కాలను చదవడం ద్వారా ఇండియా బుక్ ఆఫ్ రికార్డు సాధించింది. చిన్న వయసులో ఇలాంటి రికార్డ్స్ సాధించినందుకు విద్యార్థిని శ్రీనిధి మేధాశక్తిని కలెక్టర్ రాజీవ్ గాంధీ హనుమంతు, డీఈఓ దుర్గప్రసాద్ అభినందించారు. మునుముందు ఇలాంటి రికార్డులు సొంతం చేసుకోవాలని వారు సూచించారు. కార్యక్రమంలో నారాయణ పాఠశాలల తెలంగాణ జీఎం గోపాల్‌రెడ్డి, ఏజీఎం శివాజీ పాటిల్, ప్రిన్సిపాల్ జోష్న, విద్యార్థిని తల్లిదండ్రులు వెంకటేష్, సుష్మరాణితో పాటు పాఠశాల అధ్యాపక బృందం విద్యార్థిని కుటుంబ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.


చిన్నారిని అభినందిస్తున్న డీఈవో

రెంజల్‌తహసీల్దార్‌గా ఎంఏ కలీం బాధ్యతల స్వీకరణ


బాధ్యతలు స్వీకరిస్తున్న ఎంఏ ఖలీ

నవతెలంగాణ-రెంజల్

మండల తహసీల్దార్‌గా ఎంఏ ఖలీం శనివారం బాధ్యతలను స్వీకరించారు. గతంలో తహసీల్దార్‌గా విధులు నిర్వహించిన రామచందర్ కలెక్టరేట్‌కు బదిలీ కాగా, ఆయన స్థానంలో జక్రాన్‌పల్లి నుంచి రెంజల్ తహసిల్దార్‌గా బాధ్యతలు చేపట్టారు.

నలంద పాఠశాలలో విద్యార్థులకు వీడ్కోలు సంబరాలు


మాట్లాడుతున్న ఉపాధ్యాయులు

నవతెలంగాణ-ఆర్మూర్

పట్టణం లోని మామిడిపల్లిలో గల నలంద హైస్కూల్లో పదవ తరగతి విద్యార్థులు తమ పాఠశాల స్థాయి విద్యను పూర్తి చేసుకుంటున్న సందర్భంగా వీడ్కోలు సమావేశం కార్యక్రమాన్ని శనివారం నిర్వహించారు. విద్యార్థులు ఆటపాటలతో, సాంస్కృతిక కార్యక్రమాలతో అలరించారు. పదవ తరగతి విద్యార్థులందరూ పాఠశాలను వదిలి వెళుతున్నామని గడిచిపోయిన జ్ఞాపకాలను గుర్తుచేసుకుంటూ భావోద్వేగానికి గురయ్యారు. విద్యార్థులు వారివారి జ్ఞాపకాలను, వారి స్మృతులను అందరిముందు పంచుకున్నారు. ఈ సందర్భంగా నలంద పాఠశాల యాజమాన్యం మాట్లాడుతూ.. ప్రతి విద్యార్థి జీవితంలో ఈ వీడ్కోలు సమావేశం అనేది ఒక తీపి జ్ఞాపకమని, ఇదొక మర్చిపోలేని రోజని తెలిపారు. ప్రతి విద్యార్థి రాబోయే రోజుల్లో ఉన్నత చదువు లు చదివి ప్రతి ఒక్కరూ ఉన్నత స్థాయికి చేరుకుని, అనుకున్న లక్ష్యాలను అధిగ మించి తల్లిదండ్రులకు, అదేవిధంగా పాఠశాలకు పేరు తేవాలని తెలిపారు. అదేవిధంగా పరీక్షలు రాయబోతున్న పదవ తరగతి విద్యార్థులకు శుభాకాంక్షలు తెలియజేశారు. కార్యక్రమంలో పాఠశాల యాజమాన్యం ప్రసాద్, సాగర్, ఉపాధ్యాయులు విద్యార్థులు పాల్గొన్నారు.

వృత్తి శిక్షణ, ఉపాధి కోర్సులకు దరఖాస్తుల ఆహ్వానం

- జిల్లా మైనారిటీ అధికారి

నవతెలంగాణ-నిజామాబాద్ సిటీ

తెలంగాణ రాష్ట్ర మైనారిటీ ఫైనాన్స్ కార్పోరేషన్ (టిఎస్ఎంఎఫ్సి) ద్వారా 2023-24 ఆర్థిక సంవత్సరంలో వృత్తి శిక్షణ ఇచ్చి ఉపాధి కల్పన కొరకు అర్హత, ఆసక్తి కలిగిన మైనారిటీ అభ్యర్థుల నుంచి వృత్తి శిక్షణకు దరఖాస్తులను ఆహ్వానిస్తున్నట్టు మైనారిటీ సంక్షేమ శాఖ అధికారిణి కృష్ణవేణి శనివారం ఒక ప్రకటనలో తెలిపారు. వృత్తి శిక్షణ కోర్సులు అకౌంటెంట్, అసిస్టెంట్ యూసింగ్ ట్యాలీ నేర్చుకొనుటకు ఇంటర్ ఉత్తీర్ణులై ఉండాలని, ఫ్రంట్ ఆఫీస్ ఎక్జిక్యూటివ్ విత్ యంయస్ ఆఫీస్ కోర్సుకు పదవ తరగతి ఉత్తీర్ణులై ఉండాలని పేర్కొన్నారు. ఈ కోర్సులు శిక్షణ పొందుటకు లింక్ కంప్యూటర్స్‌లో నగరంలోని బోధన్ రోడ్డులో తరగతులు నిర్వహిస్తారని, టైలరింగ్ కోర్సుకై పదవ తరగతి ఉత్తీర్ణులై ఉండాలని, వారికి బైతుల్ మాల్ ఎడ్యుకేషనల్, వెల్‌ఫేర్ సొసైటీ, నగరంలోని టెలీఫోన్ కాలనీలో శిక్షణ తరగతులు నిర్వహిస్తారని తెలిపారు. ఈ కోర్సు నేర్చుకొనుటకు 18-44 సంవత్సరాలు వయస్సుగల వారు అర్హులని పేర్కొన్నారు. ఈ కోర్సుల కోసం దరఖాస్తు చేసుకొనుటకు వార్షిక ఆదాయం పట్టణ ప్రాంతానికి చెందిన వారైతే రూ2.లక్షలలోపు, గ్రామీణ ప్రాంతం వారికైతే రూ.1.50లక్ష లోపు ఆదాయం ఉండాలని వివరించారు. దరఖాస్తుతో పాటు ఆధార్ కార్డ్, ఫుడ్ సెక్యూరిటీ కార్డ్, ఆదాయ ధృవీకరణ పత్రం, విద్యార్హత పత్రాలు, పాస్‌పోర్ట్ సైజ్ ఫోటోలు-2 జతపరచాలని తెలిపారు. అర్హత, ఆసక్తి కలిగిన మైనారిటీ అభ్యర్థులు తమ దరఖాస్తులను ఈ శిక్షణ కొరకు కేటాయించిన కేంద్రాలలో గానీ, జిల్లా కలెక్టర్ కార్యాలయ సముదాయంలో గల జిల్లా మైనారిటీ సంక్షేమ శాఖ కార్యాలయం (2వ అంతస్తులో, రూమ్ నెం.221)లో ఈనెల 19లోపు సమర్పించాలని జిల్లా మైనారిటీ సంక్షేమ శాఖ అధికారి ఒక ప్రకటనలో తెలిపారు.

ప్రైవేట్ రంగంలో ఉద్యోగ అవకాశం

నవతెలంగాణ-నిజామాబాద్ సిటీ

నిజామాబాద్ జిల్లాలోని నిరుద్యోగులకు ప్రైవేట్ రంగంలో ఉద్యోగాల కోసం ఈ నెల 19న ఉద్యోగ మేళా నిర్వహిస్తున్నట్లు జిల్లా ఉపాధి అధికారి సిరిమల్ల శ్రీనివాస్ శనివారం ఒక ప్రకటనలో తెలిపారు. ఈ ఉద్యోగమేళాకు మెడ్‌ప్లస్‌లో ఫార్మసిస్ట్, జూనియర్ అసిస్టెంట్, ఆడిట్ అసిస్టెంట్ ఉద్యోగులు ఉన్నాయని వారికి పది, ఇంటర్, ఏదైనా డిగ్రీ, ఫార్మసీ విద్యార్హత ఉండాలని, వేతనం రూ.10,500 నుంచి 25,000 వరకు ఉంటుందని, అలాగే పిఎఫ్, ఈఎస్ఐ, ఫ్రీ అకండెషన్ ఉంటుందని పేర్కొన్నారు. 18 నుంచి 30 సంవత్సరాల వయస్సు ఉన్న అసక్తి గల అభ్యర్థులు బయోడేటా, ఆధార్‌కార్డు, పాసుపోర్టు సైజు ఫోటో, విద్యార్హత సర్టిఫికెట్లతో జిల్లా ఉపాధి కార్యాలయం, శివాజీనగర్ నిజామాబాద్‌లో ఈనెల 19న ఉద్యోగమేళా ఉదయం 10 నుంచి మధ్యాహ్నం 2 గంటల వరకు పాల్గొనాలని సూచించారు. మరింత సమాచారం కోసం 9581768413, 9948748428, 9959456793 నెంబర్లను సంప్రదించాలని కోరారు.

ఒకరు ఆత్మహత్యాయత్నం

నవతెలంగాణ-కోటగిరి

మండలంలోని ఎక్లాస్‌పూర్‌క్యాంప్ గ్రామానికి చెందిన రాజశేఖర్ (40) గత 15 రోజుల క్రితం ఇంటి నుంచి బయటకు వెళ్లాడు. శుక్రవారం రాత్రి గ్రామానికి చేరుకొని రామాలయం ముందు ఒంటిపై పెట్రోల్ పోసుకొని ఆత్మహత్యాయత్నం చేశాడు. వెంటనే స్థానికులు గుర్తించి 108లో నిజామాబాద్ ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు. రాజశేఖర్‌కు భార్య, ఇద్దరు పిల్లలున్నారు. ఈ విషయంపై ఎస్ఐ సందీప్‌ను వివరణ కోరగా.. పూర్తి వివరాలు తెలియవలసి ఉందని పేర్కొన్నారు.

తహసీల్దార్‌లకు సన్మానం



నవతెలంగాణ-జుక్కల్

తహసీల్దార్‌గా బాధ్యతలు స్వీకరించిన హిమబిందును, బదిలీపై వెళ్తున్న తహసీల్దార్ గంగాసాగర్‌ను రెవెన్యూ కార్యాలయ అధికారులు శనివారం ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా ఎమ్మార్వో హిమబిందు మాట్లాడుతూ.. మారుమూల జుక్కల్ మండలంలో రెవెన్యూ సమస్యలు లేకుండా తనవంతుగా కృషి చేసి అందుబాటులో ఉంటానని తెలిపారు. అనంతరం పదవి బాధ్యతలు తీసుకున్న వారికి స్వాగతం పలికి శాలువాతో సిబ్బంది సన్మానించారు. కార్యక్రమంలో ఆర్ఐ రామ్‌పటేల్, కంప్యూటర్ ఆపరేటర్ నాగ్‌నాథ్, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

నవతెలంగాణ

సమగ్ర తెలుగు దినపత్రిక

కామారెడ్డి

ఆదివారం | ఫిబ్రవరి 18, 2024 | www.navatelangana.com

కాంగ్రెస్‌లో చేరిన పలువురు బీఆర్ఎస్ కౌన్సిలర్‌లు, నాయకులు



కాంగ్రెస్‌లో చేరిన పలువురు

నవతెలంగాణ-కామారెడ్డి

కాంగ్రెస్ పార్టీలో శనివారం బిఆర్ఎస్ పార్టీకి చెందిన కౌన్సిలర్లు, నాయకులు చేరారు. ఎస్సీ, ఎస్టీ, ఓబీసీ మైనార్టీ వెల్ఫేర్ ప్రభుత్వ సలహాదారు మహమ్మద్ అలీ షబ్బీర్ సమక్షంలో కాంగ్రెస్ పార్టీలో పంపరి శ్రీనివాస్, చాట్ల రాజేశ్వర్, మొదటివార్డు కౌన్సిలర్ మహేష్ తదితరులను కాంగ్రెస్ కండువా కప్పి పార్టీలోకి మహమ్మద్ అలీ ఆహ్వానించారు. కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ జిల్లా అధ్యక్షుడు కైలాస శ్రీనివాస్, గడ్డం చంద్రశేఖర్‌రెడ్డి, జూలూరు సుధాకర్, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

వైద్య సబ్ సెంటర్ల నిర్మాణం

స్లాబ్ లెవల్‌కే పరిమితం

- బిల్లులు పెండింగ్‌తో నిలిచిన పనులు

నవతెలంగాణ-మద్నూర్

మద్నూర్ మండల కేంద్రంలో రెండు చోట్ల వైద్య సబ్ సెంటర్ల భవనాల నిర్మాణాలు చేపడుతున్నారు. ఒక్కొక్క భవన నిర్మాణానికి 20 లక్షల రూపాయల నిధులు మంజూరు కాగా వాటి నిర్మాణాలు స్లాబ్ లెవల్‌కే పరిమితం అయ్యాయి. సబ్ సెంటర్ల నిర్మాణాలు పెండింగ్ పడడం ఆరోగ్య సౌకర్యాలకు ఇబ్బందులు తప్పడం లేదు. గత ప్రభుత్వం సబ్ సెంటర్ల నిర్మాణానికి 20 లక్షల రూపాయలు చొప్పున నిధులు మంజూరు చేసి నిర్మాణం పనులు చేపట్టింది. మండల కేంద్రంలో రెండు సబ్ సెంటర్లు నిర్మాణాలు పూర్తి చేయడంలో సంబంధిత కాంట్రాక్టర్లకు బిల్లులు మంజూరు కాక పెండింగు పెట్టినట్లు పంచాయతీరాజ్ ఏఈ మధుసూదన్ నవ తెలంగాణకు వివరించారు.



స్లాబ్ వరకు నిర్మించి వదిలేసి వైద్య సబ్ సెంటర్‌లు

వైద్య సబ్ సెంటర్లు ప్రజల ఆరోగ్య సౌకర్యాలకు ఎంతో ఉపయోగపడతాయి. అలాంటి సెంటర్లు నిర్మాణం పూర్తికాక పెండింగ్ పడడం ఆరోగ్య సమస్యలకు ప్రజలు ఆరోగ్య సిబ్బంది ఇబ్బందులు ఎదుర్కోక తప్పడం లేదు. లక్షల రూపాయలు వెచ్చించి నిర్మాణం పనులు చేపడితే వాటి బిల్లులు మంజూరు కాక రెండు సబ్ సెంటర్లు భవనాల నిర్మాణాలు ముందుకు సాగలేక పెండింగ్ పడ్డాయి. గత ప్రభుత్వంలో చేపట్టిన వైద్య సబ్ సెంటర్ల నిర్మాణం పెండింగ్ పనులను ప్రస్తుతం అధికారంలోకి వచ్చిన కాంగ్రెస్ ప్రభుత్వం పూర్తి చేయించి ఆరోగ్య సౌకర్యాలు పూర్తిస్థాయిలో అందే విధంగా చర్యలు చేపట్టాలని గ్రామం ప్రజలు కోరుకుంటున్నారు.

రక్తదాతల సమూహ సేవలు అభినందనీయం

- తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ సలహాదారులు మహమ్మద్ అలీ షబ్బీర్

నవతెలంగాణ-కామారెడ్డి

జిల్లా కేంద్రంలో కామారెడ్డి రక్తదాతల సమూహం ఇంటర్నేషనల్ వైష్ ఫెడరేషన్ ఆధ్వర్యంలో తన జన్మదినాన్ని పురస్కరించుకొని తలసేమియా చిన్నారుల కోసం నిర్వహించిన మెగా రక్తదాన శిబిరాన్ని విజయవంతం చేయడానికి సహకరించిన కామారెడ్డి రక్తదాతల సమూహ ఫౌండర్ డాక్టర్ బాలు, అధ్యక్షులు డాక్టర్ వేదప్రకాష్, ప్రధాన కార్యదర్శి గంప ప్రసాద్, ఉపాధ్యక్షులు డాక్టర్ పుట్ల అనిల్ కుమార్, కిరణ్, జమీల్, శ్రీకాంత్‌రెడ్డిలను తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ సలహాదారులు మహమ్మద్ అలీ షబ్బీర్ ప్రశంసా పత్రాన్ని జ్ఞాపికను అందజేసి అభినందించారు. ఈ సందర్భంగా మహమ్మద్ అలీ షబ్బీర్ మాట్లాడుతూ.. కామారెడ్డి రక్తదాతల సమూహాన్ని 2007లో ఏర్పాటు చేసి 20 వేల యూనిట్ల రక్తాన్ని అందజేయడమే కాకుండా, సంవత్సర కాలంలోనే తలసేమియా చిన్నారులకు 2286 యూనిట్ల రక్తాన్ని అందజేయడం అభినందనీయమని కామారెడ్డి రక్తదాతల సమూహ సేవలు తెలంగాణ రాష్ట్రానికే ఆదర్శంగా నిలిచిందన్నారు.

కిసాన్ కార్డు సేవలను సద్వినియోగం చేసుకోవాలి



నవతెలంగాణ-దోమకొండ

చిన్న సన్న కారు రైతులు కిసాన్ క్రెడిట్ కార్డు సేవలను సద్వినియోగం చేసుకోవాలని ఏడిఏ శ్రీనివాస్, జడ్పిటిసి తిర్మల్‌గౌడ్ అన్నారు. మండల కేంద్రంలోని రైతు వేదికలో కేసీసీ రుణాలపై రైతులతో సమావేశం శనివారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఏడిఏ శ్రీనివాస్ మాట్లాడుతూ.. రైతుల కోసం కేసీసీ ద్వారా ప్రభుత్వం రుణాలను అందిస్తుందన్నారు. పశువులు, గొర్రెలు, మేకలు, కోళ్లు, చేపల పెంపకం ప్రోత్సహించడానికి కోసం లక్ష అరవై వేల రుణలను రైతులకు అందిస్తుందన్నారు. కిసాన్ కార్డు క్రెడిట్ రుణంతో ఆయా పశువుల పెంపకంతో లాభాలను అర్జించాలని కోరారు. వాయిదా పద్ధతిలో రుణాలను సక్రమంగా చెల్లించుకోవాలని కోరారు. కార్యక్రమంలో మండల వెటర్నరీ డాక్టర్ శివకుమార్, వివిధ బ్యాంకు మేనేజర్లు, వివిధ గ్రామాల రైతులు పాల్గొన్నారు.

రేపు ఆటో వేలం

- ఎక్సైజ్ సిఐ విజయకుమార్

నవతెలంగాణ-కామారెడ్డి

ఈనెల 19న కామారెడ్డి ఎక్సైజ్ కార్యాలయంలో ఆటో వేలం వేయబడుతుందని కామారెడ్డి ఎక్సైజ్ సీఐ విజయ్‌కుమార్ తెలిపారు. ఎక్సైజ్ సూపరిండెంట్ రవీందర్ రాజు ఆదేశాల మేరకు 19న కామారెడ్డి ఎక్సైజ్ సర్కిల్ పరిధిలో పట్టుకున్న ఆటో నెంబర్ టీఎస్17టీ0025 నెంబర్ గల ఆటోను వేలం వేస్తున్నట్లు ఆయన తెలిపారు. ప్రారంభ ధర రూ.42,000గా నిర్ణయించడం జరిగిందని, 18శాతం జీఎస్టీ కట్టవలసి ఉంటుందన్నారు. ఈ వేలం పాటలో పాల్గొనవలసిన వారు ముందుగా రూ.5000 డిపార్ట్ చేసి పేరు నమోదు చేసుకోవాలని సిఐ విజయకుమార్ తెలిపారు. ఈ వేలం పాట సోమవారం ఉదయం 11 గంటలకు మొదలవుతుందన్నారు.

కాంగ్రెస్‌లో చేరిన సొసైటీ డైరెక్టర్‌లు

నవతెలంగాణ-కామారెడ్డి

మాచారెడ్డి మండల కేంద్రంలోని ప్రాథమిక సహకార సంఘం సొసైటీ డైరెక్టర్లు 9 మంది శనివారం రోజున బిఆర్ఎస్ పార్టీ నుండి కాంగ్రెస్ పార్టీలో చేరారు. వారిని ప్రభుత్వ సలహాదారు మాజీ మంత్రి షబ్బీర్ అలీ పార్టీ కండువాలు కప్పి సాదరంగా ఆహ్వానించారు. ఈ సందర్భంగా డైరెక్టర్లు మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీ ప్రవేశపెట్టిన సంక్షేమ పథకాలకు ఆకర్షితులై కాంగ్రెస్ పార్టీలో చేరినట్లు డైరెక్టర్లు తెలిపారు.

శబరిమలలో మాజీ ఎమ్మెల్యే పూజలు



శబరిమలలో మాజీ ఎమ్మెల్యే హన్మంత్ షిండే

నవతెలంగాణ-జుక్కల్

మాజీ ముఖ్యమంత్రి కేసీఆర్ జన్మదినం పురస్కరించుకొని శబరిమలలో ప్రత్యేక పూజలు చేసినట్టు జుక్కల్ మాజీ ఎమ్మెల్యే హన్మంత్‌షిండే తెలిపారు. మార్కెట్ కమిటీ మాజీ చైర్మన్ సాయాగౌడ్‌తో కలిసి ప్రత్యేక పూజలు చేశారు. ప్రతేటా శబరిమల వస్తున్నట్టు తెలిపారు.

ఛత్రపతి శివాజీ జయంతిని సెలవు దినంగా ప్రకటించాలి



వినతిపత్రం అందజేస్తున్న నాయకులు

నవతెలంగాణ-లింగంపేట్

చత్రపతి శివాజీ జయంతి రోజున ప్రభుత్వం సెలవు దినంగా ప్రకటించాలని చత్రపతి శివాజీ యువసేన కమిటీ సభ్యులు శనివారం డిప్యూటీ తాసిల్దార్ చంద్ర రాజేశ్వర్ కు వినతిపత్రం సమర్పించారు. ఛత్రపతి శివాజీ మహారాజ్ విదేశీ దురాక్రమశక్తుల నుండి భారతదేశాన్ని కాపాడారని, మరాఠా సామ్రాజ్యాన్ని స్థాపించిన మహాయోధుడు అని కొనియాడారు. ఇలాంటి గొప్ప రాజనీతి దురంధరుడి జయంతిని ప్రభుత్వం వెంటనే సెలవుది నంగా ప్రకటించాలి వారు ఇచ్చిన వినతిపత్రంలో పేర్కొన్నారు. కార్యక్రమంలో బొల్లారం క్రాంతి కుమార్, సుబ్బాల సందీప్, మంద దుర్గాప్రసాద్, కుమ్మరి సాయిలు, బొల్లారం శ్రీకాంత్, గోష్కే అనిల్,ఇందర్ సింగ్, భానోత్ జైపాల్, బుజ్జా గౌడ్, బసవేశ్వర రాజు తదితరులు పాల్గొన్నారు.

స్థలం ఇవ్వనంటే బహిష్కరించారు

- విచారణ చేపట్టి న్యాయం చేయాలని బాధితుడి ఆవేదన

నవతెలంగాణ-కామారెడ్డి(బిబిపేట్)

తన పూర్వీకుల నుంచి అనాదిగా ఉన్న తన స్వంత ఖాళీ స్థలనీ ఆక్రమించే ప్రయత్నం చేయగా దానిని వ్యతిరేకించిన కారణంగా తమ కుటుంబాన్ని కుల సంఘం నుంచి బహిష్కరించారని బిబిపెట్ మండల కేంద్రానికి చెందిన సయ్యద్ ఖాతలేఅలి శాఖాద్రీ(కాలెద్) ఆవేదన వ్యక్తం చేశారు. శనివారమిక్కడ విలేకరుల సమావేశం నిర్వహించి మాట్లాడారు. బిబిపేట మండల కేంద్రానికి చెందిన కాలేజ్ తన తాత ముత్తాతల నుంచి వస్తున్న స్థలాన్ని బిబిపేటకు చెందిన ముస్లింలు మసీద్ కొరకు స్థలాన్ని ఇవ్వాలని, ముందుగా కట్ చేసేయాలని చూడగా అది కుదరకపోవడంతో, తన స్థలాన్ని మసీద్‌కు ఇవ్వాలని అడిగారని, తాను స్థలం ఇవ్వకపోవడంతో తనను కుల బహిష్కరణ చేశారన్నారు. ఎవరు మాట్లాడిన వారికి పదివేల జరిమానా ఈ విషయాన్ని కుల పెద్దల ముందు చెప్పిన వారికి రూ.1000 ఇస్తుమని తమ కులస్తులు మాట్లాడుకున్నట్లు ఆయన తెలిపారు. గత నాలుగైదు నెలల క్రితం పోలీస్టేషన్లో, ఆర్డీవోకు, కలెక్టర్‌కు సైతం ఫిర్యాదు చేసినట్లు ఆయన తెలిపారు. తనను కుల బహిష్కరణ చేసిన ముస్లిం జుమా మసీదు కమిటీ మెంబెర్స్ షేక్ రషీద్, షేక్ అహ్మద్ తండ్రీ షేక్ ఇమామ్, షేక్ హుసేన్, షేక్ అహ్మద్, మొహమ్మద్ ఆసిఫ్ (కోఆప్షన్ మెంబర్), మొహమ్మద్ ఖదీర్ , మొహమ్మద్ అఫ్జల్ (రేషన్ షాపు డీలర్), మొహమ్మద్ ఖాజా , బాబా ఫకృద్దిన్ తీర్మానాలు చేశారన్నారు. మిగిత కమిటీ మెంబర్లతో నాకు ఎటువంటి అభ్యంతరం లేదన్నారు. ఎవరి దగ్గరికి వెళ్ళినా తనను మాత్రం కులంలోనికి రానివ్వడం లేదని అధికారులు స్పందించి తనకు న్యాయం చేయాలన్నారు.

ఇంటి స్థలాన్ని ఆక్రమించారు..

షబ్బీర్‌అలీకి బాధితురాలి వినతి

నవతెలంగాణ-కామారెడ్డి

కామారెడ్డి పట్టణ మున్సిపాలిటీ పరిధిలోని 13వ వార్డులో ఓ దళిత మహిళకు చెందిన ఇంటి స్థలం ఆక్రమణకు గురైందని ఆ స్థలాన్ని తిరిగి తనకు కబ్జాదారుల నుంచి విడిపించి ఇవ్వాలని ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనారిటీ ప్రభుత్వ సలహాదారు షబ్బీర్ అలీకి శనివారం వినతిపత్రం అందజేసినట్లు బాదితురాలు తిట్టు నరసవ్వ తెలిపారు. గతంలో ప్రభుత్వం ఇళ్లు లేని వారికి ప్లాట్లను మంజూరు చేయగా 23వ వార్డు టేక్రియాల్‌లో చెందిన నర్సవ్వకు ప్లాటును కేటాయిస్తూ తహసీల్దారు ఆధ్వర్యంలో జారీ చేసిన ధృవీకరణ పత్రం సైతం తన వద్ద ఉందన్నారు. కొందరు టేక్రియాల్‌కు చెందిన ఇతరులు ప్లాటు తమదని కబ్జాకు పాల్పడ్డారని ఆవేదన వ్యక్తం చేశారు. ఈ విషయాన్ని గతంలో సర్పంచికి, ప్రస్తుత కౌన్సిలర్, ఇతర గ్రామస్తుల దృష్టికి తీసుకెళ్లినట్లు తెలిపారు. వారు సైతం ప్లాటు విషయమై ఎటువంటి అభ్యంతరం చెప్పలేదని తెలిపారు. ఈ విషయంలో న్యాయం చేస్తామని గ్రామ పెద్దమనుషులు హామీ ఇచ్చినా ఇంత వరకు న్యాయం జరగలేదని ఆవేదన వ్యక్తం చేశారు. కాగా దళిత మహిళను అని కూడా చూడకుండా తనను, తన సోదరుడిని బెదరింపులకు గురి చేశారన్నారు. తమకు అందరి మాదిరిగా ప్రభుత్వం మంజూరు చేసి ఇచ్చిన ప్లాటును తిరిగి ఇప్పించాలని షబ్బీర్ అలీని కోరారు. తనకు ఇప్పటికీ ఇల్లు లేదని ఆ ప్లాటు స్థలంలోనే చిన్న గుడిసె వేసుకొని జీవించే పరిస్థితి ఉందని ఆవేదన వ్యక్తం చేశారు. ఇప్పటికైనా నిరుపేద దళిత మహిళ పట్ల దయచూపి ఆక్రమణకు గురైన ఇంటి స్థలం ఇప్పించాలని ఆయనను కోరారు.

విద్యార్థులు శాస్త్రీయ దృక్పథాన్ని పెంపొందించుకోవాలి



బహుమతులు అందజేత

నవతెలంగాణ-తాడ్వాయి

విద్యార్థులు శాస్త్రీయ దృక్పథాన్ని పెంపొందించుకోవాలని టీబీఎస్టి అధ్యక్షులు ప్రతాపరెడ్డి తెలిపారు. తాడ్వాయి మండల కేంద్రంలోని ఉన్నత పాఠశాలలో శనివారం జాతీయ సైన్స్ దినోత్సవం సందర్భంగా విద్యార్థులకు మండల స్థాయి సైన్స్ టాలెంట్ టెస్ట్ నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ విద్యార్థులు శాస్త్రీయ దృక్పథాన్ని పెంపొందించుకొని కాలానికి అనుగుణంగా సైన్స్ అండ్ టెక్నాలజీ మార్పులు గమనిస్తూ ముందుకు వెళ్లాలని సూచించారు. ప్రణాళిక ప్రకారం వెళ్తేనే ఉన్నత స్థానాలకు చేరుకోవచ్చని తెలిపారు. ఈ సందర్భంగా నిర్వహించిన సైన్స్ టాలెంట్ టెస్ట్‌లో గెలుపొందిన విద్యార్థులకు బహుమతులు అందించారు. ఈ కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయులు సంగారెడ్డి,కళ్యాణి, ఉపాధ్యాయులు తదితరులు పాల్గొన్నారు.

మాజీ ముఖ్యమంత్రి జన్మదిన వేడుకలు



నిజాంసాగర్‌లో కేక్ కట్ చేస్తున్న కాంగ్రెస్ నాయకులు



కామారెడ్డిలో కేక్ కట్ చేస్తున్న మాజీ విప్, నాయకులు..



రూ.2.5 లక్షల చెక్కును అందజేస్తున్న సెన్సార్‌బోర్డు మెంబర్ రామకృష్ణగుప్త

నవతెలంగాణ-జుక్కల్

జుక్కల్ మండల కేంద్రంలో మాజీ ముఖ్యమంత్రి కల్వకుంట్ల చంద్రశేఖర్‌రావు జన్మదిన వేడుకలను బీఆర్ఎస్ శ్రేణులు ఘణంగా నిర్వహించారు. ఈ సంధర్బంగా బీఆర్ఎస్ సీనియర్ నాయకులు మాదారావ్ దేశాయి, నీలుపటేల్ మాట్లాడారు. కార్యక్రమంలో బీఆర్ఎస్ నాయకులు బొల్లి గంగాధర్, శివాజీ పటేల్, యూత్ నాయకుడు రాజుపటేల్, వాస్రేరమేష్, అరుణ్, విఠుపటేల్, పార్టీ వర్గాలు తదితరులు పాల్గొన్నారు.

ఆర్థిక సాయం అందజేత

కామారెడ్డి : మృతి చెందిన బిఆర్ఎస్ కార్యకర్త కుటుంబానికి సెన్సార్ బోర్డు మెంబర్ రామకృష్ణ గుప్తా కెసిఆర్ జన్మదిన సంద ర్భంగా ఆర్థిక సాయం అందజేశారు. దేవునిపల్లి గ్రామానికి చెందిన బిఆర్ఎస్ పార్టీ కార్యకర్త మీసాల నితిన్‌కుమార్ నవంబర్ నెలలో కామారెడ్డి పట్టణంలోని బస్టాండ్ సమీపంలోని సిఎస్ఐ చర్చ్ ముందు రోడ్డుప్రమాదంలో మృతిచెందారు. మృతి చెందిన నితిన్‌కుమార్ కుటుంబానికి మాజీ ముఖ్యమంత్రి కేసీఆర్ జన్మదిన సద ర్భంగా బిఆర్ఎస్ రాష్ట్ర సీనియర్ నాయకులు, సెన్సార్ బోర్డు మెం బర్ రామకృష్ణగుప్తా రూ.2,50,000 చెక్కును మృతుడి తండ్రి భూ మయ్యకు అందజేశారు. అనంతరం ఆయన మాట్లాడుతూ.. ఒక మంచి కార్యకర్తను కోల్పోవడం దురదృష్ట కరమని ఇదీ చాలా బాధ కరమైన విషయమన్నారు. నితిన్‌కుటుంబానికి భవిష్యత్తులో బిఆర్ఎస్ పార్టీ అన్ని విధాలుగా అండగా ఉంటాదాని అధైర్య పడద్దని ధైర్యంగా ఉండాలన్నారు. కార్యక్రమంలో పార్టీ సీనియర్ నాయకు లు లక్ష్మీపతి యాదవ్, శ్రీను, లేగ్గేల రాజు తదితరులు పాల్గొన్నారు.

నిజాంసాగర్ : మండల పరిషత్ కార్యాలయంలో ఉమ్మడి జిల్లా మాజీ జెడ్పీ చైర్మన్ దఫేదర్‌రాజు, బీఆర్ఎస్ మండల సీనియర్ నాయకులు దుర్గారెడ్డి ఆధ్వర్యంలో కేసీఆర్ జన్మదిన వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా దుర్గారెడ్డి మాట్లాడుతూ.. ప్రతి ఒక్క యువ నాయకునికి కెసిఆర్ ఆదర్శమని అన్నారు. ఇలాంటి జన్మదిన వేడుకలు మరెన్నో జరుపుకోవాలని ఆయన ఆశించారు. కార్యక్రమంలో మల్లూరు సొసైటీ చైర్మన్ విట్టల్, మాజీ సర్పంచ్ ఫోరం అధ్యక్షులు రమేష్ గౌడ్, గంగారెడ్డి తదితరులు పాల్గొన్నారు.

నిజామాబాద్‌సిటీ : కేసీఆర్ జన్మదనం పురస్కరించుకొని జడ్పీ చైర్మన్ దాదన్న గారి విఠల్‌రావు కంఠేశ్వర్‌లోని శివాలయంలో అభిషేకం చేశారు. అనంతరం స్నేహ సొసైటీ ఆవరణలో మొక్కను నాటి, మానసిక వికలాంగులతో కలిసి కేక్ కట్ చేసి అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. కార్యక్రమంలో కేసీఆర్ సేవాదల్ జిల్లా అధ్యక్షులు రమణారావు, నాయకులు తెలంగాణ శంకర్, బరాస జిల్లా లీగల్ సెల్ కన్వీనర్, మాజీ పీపీ దాదన్నగారి మధుసూదన్‌రావు, నీలంరెడ్డి, శేఖర్‌రాజ్, స్నేహ సొసైటీ సిద్దయ్య, ప్రిన్సిపల్ జ్యోతి, రాజేశ్వరి తదితరులు పాల్గొన్నారు.

ఎల్లారెడ్డిలో కేసీఆర్ జన్మదిన వేడుకలు

ఎల్లారెడ్డి : ఎల్లారెడ్డి మండలకేంద్రంలోని బీఆర్ఎస్ పార్టీ కార్యాలయంలో కేసీఆర్ జన్మదిన వేడుకలను నాయకులు, కార్యకర్తలు ఘనంగా నిర్వహించారు. కేక్ కట్ చేసి స్వీట్లు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ.. రాబోయే కాలంలో కేసీఆర్ అడుగుజాడల్లో నడుస్తామని, ప్రజల పక్షాన కొట్లాడు తామన్నారు. కార్యక్రమంలో బీఆర్ఎస్ పార్టీ మండలాధ్యక్షుడు పూర్ణానందం, ఎంపీపీ ఉపేందర్ రెడ్డి, జడ్పీటీసీ గుల్లే రాజేశ్వర్, ఎంపీటీసీ జక్కని మధు సూధన్, కోఆప్షన్ సభ్యుడు అష్రాఫ్, పీఏసీఎస్ చైర్మన్ బర్మ చిన్న నర్సయ్య, నాయకులు బద్దం శ్రీనివాస్‌రెడ్డి, తుపాకుల శ్రీనివాస్‌గౌడ్, బద్దం ప్రభాకర్, లక్కం నర్సయ్య, ఓర్సు రాములు, నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

గాంధీ గంజిలో కేసీఆర్ జన్మదిన వేడుకలు

కామారెడ్డి : కేసీఆర్ 70వ జన్మదినం సందర్భంగా శనివారం కామారెడ్డి జిల్లా కేంద్రంలోని గాంధీ గంజ్ ఆవరణలో కామారెడ్డి మాజీ ఎమ్మెల్యే గంప గోవర్ధన్, బి ఆర్ ఎస్ పార్టీ కామారెడ్డి జిల్లా అధ్యక్షులు యంకె ముజీబోద్దీన్‌ల ఆధ్వర్యంలో వేడుకలు నిర్వహించారు. కామారెడ్డి నియోజకవర్గం నలుమూలల నుండి వచ్చిన జెడ్పిటిసిలు, ఎంపీపీలు, మున్సిపల్ కౌన్సిలర్లు, మండల, పట్టణ పార్టీ అధ్యక్షులు, ఎంపీటీసీలు, సొసైటీ చైర్మన్ లు, మాజీ సర్పంచ్ లు, బి ఆర్ ఎస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు, యువజన విభాగం, మహిళా విభాగం అభిమానుల సమక్షంలో ఉదయం 12 గంటలకు భారీ కేక్ కటింగ్ చేసి, అనంతరం 2000 మందికి అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. అనంతరం సిరిసిల్ల రోడ్, స్టేషన్ రోడ్, రైల్వే బ్రిడ్జి, నిజాంసాగర్ చౌరస్తా మీదుగా కొత్త బస్టాండ్ వరకు భారీ ర్యాలీ తీశారు. ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ పార్టీ రాష్ట్ర నాయకులు నిట్టు వేణు గోపాల్ రావు, జిల్లా పరిషత్ వైస్ చైర్మన్ పరికి ప్రేమ్ కుమార్, లోయలపల్లి నర్సింగరావు, పిప్పిరి ఆంజనేయులు, మిన్కూర్ రాంరెడ్డి, ఇంద్రసేనారెడ్డి, బిఆర్ఎస్ పార్టీ కామారెడ్డి నియోజకవర్గ అధికార ప్రతినిధి గైని శ్రీనివాస్ గౌడ్, గెరిగంటి లక్ష్మీనారాయణ తదితరులు పాల్గొన్నారు.

ఘనంగా కెసిఆర్ పుట్టినరోజు వేడుకలు

పెద్దకొడప్‌గల్ : మండల కేంద్రంలో బిఆర్ఎస్ పార్టీ కార్యాలయంలో పార్టీ ఎంపీపీ ప్రతాప్‌రెడ్డి ఆధ్వర్యంలో ప్రజాప్రతినిధులు, నాయకులు, కార్యకర్తలతో కలిసి మాజీ ముఖ్యమంత్రి బిఆర్ఎస్ అధినేత కల్వకుంట్ల చంద్రశేఖర రావు జన్మదిన సందర్భంగా కేక్ కట్ చేసి జన్మదిన వేడుకలు ఘనంగా నిర్వహించి శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా ఎంపీపీ ప్రతాప్ రెడ్డి మాట్లాడుతూ తెలంగాణ ప్రజల ఆకాంక్ష నెరవేర్చి తెలంగాణ ఉద్యమం చేసి ప్రత్యేక తెలంగాణ రాష్ట్రం సాధించినటువంటి గొప్ప నేత కేసీఆర్ అని కొనియాడారు. తెలంగాణ రాష్ట్ర తొలి ముఖ్యమంత్రిగా గత 9 సంవత్సరాల తెలంగాణ రాష్టాని దేశంలోనే అభివృద్ధి పథంలో నిలబెట్టిన ఘనత ఆయనకే దక్కిందని, గొప్ప పరిపాలన దక్షకుడు అని అన్నారు. ఈ కార్యక్రమంలో పార్టీ మండల అధ్యక్షులు విజయ్ దేశాయ్, సొసైటీ చైర్మన్ హనుమంత్ రెడ్డి, మాజీ సర్పంచులు,ఆయా గ్రామ పార్టీల అధ్యక్షులు, తదితరులు పాల్గొన్నారు.

కస్తూర్బా గురుకులంలో కెసిఆర్ జన్మదిన వేడుకలు

రామారెడ్డి : మండల కేంద్రంలోని కస్తూర్బా గురుకుల పాఠశాలలో. శనివారం మాజీ ముఖ్యమంత్రి కల్వకుంట్ల చంద్రశేఖర రావు 70వ జన్మదిన వేడుకలను విద్యార్థుల మధ్య బి ఆర్ ఎస్ నాయకులు పడిగల శ్రీనివాస్, పోతు నూరి ప్రసాద్ కేక్ కట్ చేసి నిర్వహించారు. కార్యక్రమంలో ఉపాధ్యాయులు, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

మొక్కలు నాటిన భారత జాగృతి సభ్యులు

మాచారెడ్డి : రాష్ట్ర మాజీ సీఎం కల్వకుంట్ల చంద్రశేఖర రావు పుట్టిన రోజును పురస్కరించుకొని భారత జాగృతి జిల్లా యూత్ వైస్ ప్రెసిడెంట్ కమిటీ శేఖర్ ఆధ్వర్యంలో మండలంలోని చుక్కాపూర్ శ్రీ లక్ష్మీనరసింహస్వామి ఆలయ ప్రాంగణంలో పెద్ద ఎత్తున మొక్కలు నాటారు. ఈ కార్యక్రమంలో భారత జాగృతి మండల సభ్యులు నవీన్ రెడ్డి రవి మహేందర్ గౌడ్ బాలు పాల్గొన్నారు.

సహాయం చేయడంలోనే తృప్తి..

● కాంగ్రెస్ నాయకులు ఇమ్మడి గోపి

నవతెలంగాణ-డిచ్‌పల్లి

సహాయం చేయడంలోనే తృప్తి ఉంటుందని కాంగ్రెస్ నాయకులు ఇమ్మడి గోపి తెలిపారు. తిర్మన్‌పల్లి గ్రామానికి చెందిన నిరుపేద పెళ్లి కోసం తనవంతుగా రూ.పది వేల నగదు, ఆరు క్వింటాళ్ల బియ్యాన్ని అందజేసి ఉదారతను చాటుకున్నారు. పెళ్ళి విషయమై గ్రామానికి చెందిన పలువురు ఇమ్మడి గోపి ముదిరాజ్ దృష్టికి తీసుకువెళ్లడంతో వెంటనే స్పందించిన ఆయన మానవత దృక్పథంతో అర్థిక సహాయం బియ్యం అందజేశారు. కార్యక్రమంలో కాంటెకర్ సయ్యాజి, చాంద్ పాషా, షెక్ బాషు, మస్జిద్ కమిటీ అధ్యక్షులు అహ్మద్, అబ్దుల్ గఫర్, కుర్మ మల్లేష్, గోపిరెడ్డి శ్రీనివాస్, అబ్దుల్ అజీజ్‌తోపాటు తదితరులు పాల్గొన్నారు.



అర్థిక సాయం అందజేస్తున్న గోపి

విద్యార్థులకు బ్యాగులు పంపిణీ

నవతెలంగాణ-ఎడపల్లి

మండలంలోని ప్రభుత్వ ప్రాథమిక పాఠశాలలో విద్యార్థులకు నిజామాబాద్ జిల్లా పార్లమెంట్ సభ్యులు ధర్మపురి అరవింద్ ఆధ్వర్యంలో ఆయిల్, అండ్ నేచురల్ గ్యాస్ కార్పొరేషన్ ఆధ్వర్యంలో ఉచితంగా బ్యాగులు పంపిణీ చేసినట్టు బిజెపి మండలాధ్యక్షులు కోల ఇంద్రకరణ్ తెలిపారు. కార్యక్రమంలో ఉపాధ్యాయులు, బీజేపీ నాయకులు పాల్గొన్నారు.



ఆర్టీసీ ప్రయాణికులు సహకరించాలి

నవతెలంగాణ-నిజామాబాద్ సిటీ

నిజామాబాద్, కామారెడ్డి జిల్లా ప్రయాణీకులు జాతర సందర్భంగా బస్సుట్రిప్పులు తగ్గినందుకు సహకరించాలని తెలంగాణ రాష్ట్ర రోడ్డు రవాణా సంస్థ నిజామాబాద్ రీజియన్ మేనేజర్ కె.జాన్‌రెడ్డి తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రంలో తెలంగాణ కుంభమేళగా పేరుగాంచిన మేడారం 'సమ్మక్క-సారలమ్మ' జాతర ఈ నెల 19 నుంచి 25వరకు ప్రయాణీకులకు రవాణా సౌకర్యాన్ని కల్పించడానికై, రాష్ట్రంలోని అన్ని డిపోల నుంచి బస్సులను వరంగల్ జిల్లాకు పంపిస్తున్న నేపథ్యంలో నిజామాబాద్ జిల్లా నుంచి 270 బస్సులు వరంగల్ జిల్లాకు పంపించామని, ఈ సమయంలో జిల్లాలో బస్సుల ట్రిప్పుల సంఖ్యను తగ్గించినందుకు ప్రయాణీకులకు కొంత అసౌకర్యం కలగవచ్చునని పేర్కొన్నారు. ఈ విషయాన్ని ప్రయాణికులు గమనంలోకి తీసుకుని ఆర్టీసీకి సహకరించాలని ఆయన తెలిపారు.

పదో తరగతి విద్యార్థుల అంతర్గత మార్కుల పరిశీలన



మార్కులను పరిశీలిస్తున్న అధికారులు

నవతెలంగాణ-రెంజల్

మార్చిలో జరిగే పదో తరగతి పరీక్షలను పురస్కరించుకొని రెంజల్ మండలంలో అంతర్గత మార్కుల పరిశీలనకే ప్రత్యేక బృందాలను ఏర్పాటు చేసినట్టు మండల విద్యాశాఖ అధికారి గణేష్ రావు పేర్కొన్నారు. శనివారం మండలంలోని ఆదర్శ పాఠశాల, తాడ్‌బిలోలి జిల్లా పరిషత్‌లో తన బృందం అంతర్గత మార్కుల జాబితాలను పరిశీలించినట్టు తెలిపారు. మండలంలో మొత్తం పది జిల్లా పరిషత్ పాఠశాలలకు బృందాలను ఏర్పాటు చేసి పరిశీలన చేయనున్నట్లు వారు పేర్కొన్నారు. బృందంలో మండల విద్యాశాఖ అధికారి గణేష్‌రావు, పిఆర్టియు మండల అధ్యక్షులు సోమలింగంగౌడ్, బి.వెంకటలక్ష్మిలు రాగా, స్థానిక ప్రధాన ఉపాధ్యాయురాలు రేఖ, ప్రిన్సిపాల్ బలరాం, చెన్నప్ప, జైనుల్, రాజేందర్‌సింగ్, సునీల్, మైత్రేయ, అనంతస్వామి, రవీందర్, నర్సింగ్‌రావు, సంధ్యా తదితరులు పాల్గొన్నారు.

ఢిల్లీలో జాతీయస్థాయి పార్లమెంట్ సమావేశాలకు మండల నాయకులు

నవతెలంగాణ-డిచ్‌పల్లి

దేశ రాజధాని ఢిల్లీలో రెండు రోజులపాటు జాతీయస్థాయి పార్లమెంట్ విస్తృతస్థాయి సమావేశానికి డిచ్‌పల్లి ఎంపీపీ గద్దె భూమన్న ఆధ్వర్యంలో బిజెపి నాయకులు తరలివెళ్లారు. వీరితో పాటు ఆర్మూర్ ఎమ్మెల్యే పైడి రాకేష్‌రెడ్డి, కామారెడ్డి ఎమ్మెల్యే కాటిపల్లి వెంకటరమణారెడ్డి, బిజెపి జిల్లా అధ్యక్షుడు దినేష్ కులచారి పటేల్, పార్లమెంట్ కన్వీనర్ గద్దె భూమన్న, ఇందల్వాయి మండలాధ్యక్షుడు నాయుడు రాజన్న, నరేష్‌తో పాటు తదితరులున్నారు.

కొండచిలువ అప్పగింత



కొండచిలువను అప్పగిస్తున్న దృశ్యం

నవతెలంగాణ-ముప్కాల్

మండల కేంద్రంలో శనివారం కొండచిలువ లభ్యమైనట్టు పోలీసులు తెలిపారు. ఎస్ఐ భాస్కరా చారి తెలిసిన వివరాల మేరకు ముప్కాల్ మండల కేంద్రంలోని గ్రామ ఉర చెరువు ప్రాంతంలో కొన్ని నివాసపు ఇండ్లు ఉన్నాయి. అయితే ఆ ప్రదేశంలో నూతన ఇంటి నిర్మాణం వద్ద జాలరులు వేసిన వలకు దాదాపు 10 అడుగుల పొడవున్న కొండచిలువ

చిక్కుకోవడంతో స్థానికులు పోలీసులకు సమాచారం అందించారు. సమాచారం అందుకున్న ఎస్ఐ భాస్కరాచారి తోటి సిబ్బందితో ఘటనా స్థలానికి చేరుకున్నారు. అనంతరం ఎస్ఐ భాస్కరాచారి ఫారెస్టు అధికారులకు సమాచారం చేరవేయడంతో వెంటనే ఫారెస్ట్ అధికారులు అక్కడికి రెస్క్యూ టీంతో కొండచిలువను పట్టుకున్నారు. కార్యక్రమంలో ముప్కాల్ పోలీసు సిబ్బంది, ఫారెస్ట్ అధికారులు తదితరులు పాల్గొన్నారు.

ఏబీవీపీ నూతన కమిటీ ఎన్నిక



ఎన్నికైన నూతన కమిటీ ఎన్నిక

నవతెలంగాణ-డిచ్‌పల్లి

ఎబివిపి తెలంగాణ యూనివర్శిటీ శాఖ ఆధ్వర్యంలో నూతన కమిటీని శనివారం ఎన్నుకున్నారు. ఈ కార్యక్రమానికి తెలంగాణ స్టేట్ యూనివర్సిటీల కన్వీనర్ జీవన్ హాజరై మాట్లాడారు. అనంతరం తెలంగాణ యూనివర్సిటీ కమిటీని ప్రకటించారు. యూనివర్శిటీ అధ్యక్షులుగా సాయికుమార్, కార్యదర్శిగా అమత్‌చారిని ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. ఉపాధ్యక్షులుగా పావని, సింహాద్రి, తరుణ్, అనిల్, రాకేష్‌ను ఎన్నుకున్నారు. కార్యక్రమంలో జాతీయ కార్యవర్గ సభ్యులు బచ్చునబోయిన శివ, ఇందూరు విభాగ్ సంఘటన కార్యదర్శి రాజుసాగర్, రాష్ట్ర కార్యవర్గ సభ్యుడు నాగరాజు, ప్రమోద్, సురేష్ తదితరులు పాల్గొన్నారు.

ఎస్సెస్సీ, ఇంటర్ పరీక్షలకు పకడ్బందీ ఏర్పాట్లు

● అదనపు కలెక్టర్ కిరణ్ కుమార్

నవతెలంగాణ-నిజామాబాద్ సిటీ

పదవ తరగతి, ఇంటర్మీడియట్ వార్షిక పరీక్షలను పకడ్బందీగా నిర్వహించాలని అదనపు కలెక్టర్ వెంకట రమణ అధికారులను ఆదేశించారు. శనివారం తన చాంబర్లో సంబంధిత శాఖల అధికారులతో ఆయన సమావేశమై పరీక్షల నిర్వహణ ఏర్పాట్లపై సమీక్ష జరిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. ఈ నెల 28 నుండి మార్చి 19 వరకు ఇంటర్మీడియట్ పరీక్షలు ప్రతి రోజు ఉదయం 9 గంటల నుండి మధ్యాహ్నం 12 గంటల వరకు జరుగుతాయని తెలిపారు. అలాగే, పదవ తరగతి వార్షిక పరీక్షలు మార్చి 18 నుండి ఏప్రిల్ 02 వరకు ప్రతి రోజు ఉదయం 9.30 గంటల నుండి మధ్యాహ్నం 12.30 గంటల వరకు కొనసాగుతాయని వివరించారు. ఇంటర్ పరీక్షలకు 35,346 మంది విద్యార్థులు హాజరు కానుండగా, 57 పరీక్షా కేంద్రాలను ఏర్పాటు చేశామని, పదవ తరగతి పరీక్షలకు 22,274 మంది విద్యార్థులకు గాను 143 పరీక్షా కేంద్రాలు ఏర్పాటు చేశామని వివరించారు. పరీక్షలను సాఫీగా నిర్వహించేందుకు అవసరమైన అన్ని ఏర్పాట్లు పూర్తి చేయాలని అదనపు కలెక్టర్ సూచించారు. గ్రామీణ ప్రాంతాల నుంచి వచ్చే విద్యార్థులకు పరీక్షల సమయాలకు అనుగుణంగా రవాణా సదుపాయం అందుబాటులో ఉండేలా బస్సులు నడిపించాలని ఆర్టీసీ ఆర్ఎం కె.జాన్‌రెడ్డికి సూచించారు. పరీక్షలు జరిగే సమయంలో విద్యుత్ సరఫరాకు అంతరాయం ఏర్పడకుండా చూడాలని ట్రాన్స్‌కో అధికారులను ఆదేశించారు. నిర్ణీత సమయానికి సకాలంలో ప్రశ్నపత్రాలు కేంద్రాలకు చేరాలన్నారు. పరీక్షలు ప్రారంభమయ్యే సమయానికి ముందే విద్యార్థులు తమకు కేటాయించబడిన పరీక్షా కేంద్రాలకు చేరుకోవాలని అదనపు కలెక్టర్ కిరణ్ కుమార్ హితవు పలికారు. ఎలాంటి లోటుపాట్లను తావులేకుండా పరీక్షలను సజావుగా కొనసాగేలా సమన్వయంతో పని చేయాలని అధికారులకు సూచించారు. పరీక్ష కేంద్రాల పరిసర ప్రాంతాల్లోని జిరాక్స్ సెంటర్‌లను మూసి వేయించాలని, 144 సెక్షన్ అమలు చేయాలని, తగిన సంఖ్యలో పోలీస్ బందోబస్తు ఏర్పాటు చేయాలని సూచించారు. ప్రతి పరీక్షా కేంద్రంలోనూ తప్పనిసరిగా తాగునీటి వసతి అందుబాటులో ఉంచాలని, పరిశుభ్రమైన వాతావరణం నెలకొనేలా చర్యలు తీసుకోవాలని సూచించారు. ఆశావర్కర్లు, ఏఎన్ఎంలను ఎగ్జామ్ సెంటర్లలో నియమిస్తూ, ఫస్ట్ ఎయిడ్ కిట్ అందుబాటులో ఉంచాలని ఆదేశించారు. కాపీయింగ్‌కు ఆస్కారం లేకుండా సిట్టింగ్ స్క్వాడ్, ఫ్లయింగ్ స్క్వాడ్ బృందాలను నియమించి, కట్టుదిట్టమైన పర్యవేక్షణ జరపాలని, ప్రశాంత వాతావరణంలో సజావుగా పరీక్షలు జరిగేలా ఆయా శాఖల అధికారులు అంకితభావంతో కృషి చేయాలని సూచించారు. సమీక్షా సమావేశంలో డీఐఈఓ రఘురాజ్, జిల్లా విద్యాశాఖ పరీక్షల విభాగం సహాయ కమిషనర్ విజయభాస్కర్, ఆర్టీసీ ఆర్.ఎం.కె.జాన్‌రెడ్డి, వివిధ శాఖల అధికారులు పాల్గొన్నారు.



మాట్లాడుతున్న అదనపు కలెక్టర్ కిరణ్ కుమార్, పాల్గొన్న అధికారులు

బీడీ కార్మికులకు పెరిగిన కరువు భత్యం (వీడీఏ) అమలు చేయాలి

నవతెలంగాణ-నిజామాబాద్ సిటీ

బీడీ కార్మికులందరికీ పెరిగిన కరువు భత్యం (వీడీఏ) అమలు చేయాలని డిమాండ్ చేస్తూ తెలంగాణ ప్రగతిశీల బీడీ వర్కర్స్ యూనియన్ (ఐ.ఎఫ్.టి.యు) ఆధ్వర్యంలో బీడీ కంపెనీ యజమానుల సంఘం అధ్యక్షుడు హెచ్.పీ ప్రకాష్ ఉపాధ్యాయకి వినతిపత్రాన్ని అందజేశారు. ఈ సందర్భంగా తెలంగాణ ప్రగతిశీల బీడీ వర్కర్స్ యూనియన్ (ఐ.ఎఫ్.టీ.యు) రాష్ట్ర అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు వనమాల కృష్ణ, ఎం.నరేందర్ మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రంలో గల బీడీ పరిశ్రమలు పనిచేస్తున్న అన్నీ కేటగిరీల కార్మికులకు కరువు భత్యం (విడిఏ) పెరిగిందన్నారు. వినిమయ ధరల సూచి 1696 నుండి 1809 పాయింట్లకి పెరిగిందని తెలిపారు. అంటే 113 పాయింట్లు పెరిగాయని, 1994 అగ్రిమెంట్ ప్రకారం పాయింటుకు 10 పైసల చొప్పున, 11 రూపాయల 30 పైసలు పెరిగిందని తెలిపారు. ఈ పెరుగుదల 2024 ఏప్రిల్ 01 నుండి అమలులోకి వస్తుందని తెలిపారు. బీడీలు చుట్టే కార్మికులకు 1000 బీడీలకు కరువు భత్యం(విడిఏ) 11.30 పైసలు గాను పెంచి అదికూడా 2024 ఏప్రిల్ 01 నుండి అమలు చేయాలని తెలిపారు. నెలసరి జీతాల ఉద్యోగులైన బీడీ సార్టర్, ఆకు, తంబాకు పంచేవారు, గుమస్తాలకు, అకౌంటెంట్లకు, బట్టీవాల, చెన్నీవాల, గంపవాల, వాచ్‌మెన్‌లకు నెల ఒక్కింటికి 339 రూపాయల చొప్పున పెంచి 2024 ఏప్రిల్ ఒకటో తేదీ నుండి అమలు చేయాలని డిమాండ్ చేశారు. బీడీ ప్యాకర్లకు ఒక్కరోజు పనికి కరువుభత్యం (విడిఏ) 11 రూపాయల 30 పైసలు చొప్పున వివిధ రకాల నమూన బీడీ ప్యాకింగ్ కలిగిన లక్ష బీడీ ప్యాకింగ్‌కు కరువు భత్యం ఎంత అనేది నిర్ణయించబడుతుందని తెలిపారు. పెరిగిన కరువు భత్యం రాష్ట్రంలోని 07 లక్షల మందికి ప్రయోజనం కలుగుతుందని అన్నారు. కాబట్టి పెరిగిన కరువు భత్యంలో(విడిఏ) అమలు చేయించుటకు పోరాడాలని తెలంగాణ ప్రగతిశీల బీడీ వర్కర్స్ యూనియన్ (ఐఎఫ్‌టియు) రాష్ట్ర కమిటీ బీడీ కార్మికులందరికీ పిలుపునిస్తుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో యూనియన్ జిల్లా అధ్యక్షులు డి.రాజేశ్వర్, జిల్లా ప్రధాన కార్యదర్శి ఎం.వెంకన్న, జిల్లా నాయకులు బి.లింగం పాల్గొన్నారు.



వినతి పత్రాన్ని అందజేస్తున్న సంఘం అధ్యక్షుడు ప్రకాష్

గ్రామాల్లో ఇబ్బందులు లేకుండా చూసుకోవాలి

● ఎంపిడిఓ రవీందర్



మాట్లాడుతున్న ఎంపీడీవో రవీందర్

నవతెలంగాణ-డిచ్‌పల్లి

గ్రామ పంచాయతీ కార్యదర్శులు గ్రామాల్లో ఎలాంటి లోటూ లేకుండా చూసుకోవాలని, విధులు, గ్రామాలలో పారిశుద్ధ్య కార్యక్రమాలు, వచ్చే వేసవిలో తాగునీటికి ఇబ్బందులు కలగకుండా ముందస్తుగా చర్యలు తీసుకోవాలని మండల పరిషత్ అభివృద్ధి అధికారి ఏ రవీందర్ సూచించారు. శనివారం మండల పరిషత్ కార్యాలయంలో పంచాయతీ కార్యదర్శులు, ఉపాధిహామీ సిబ్బందితో సమీక్షా సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రస్తుతం పంచాయతీలలో ఉన్న వసతుల గురించి పంచాయతీ కార్యదర్శులకు అడిగి పలు సూచనలు సలహాలు అందజేశారు. ఉపాధిహామీ సిబ్బందితో సమావేశం నిర్వహించి కూలీల సంఖ్య పెంచేందుకు కృషి చేయాలని, ప్రస్తుతం జరుగుతున్న పనుల వివరాలు తెలుసుకున్నారు. పంచాయతీ కార్యదర్శులు విధుల పట్ల అంకితభావంతో పనిచేసి ప్రజలకు ఇబ్బందులు రాకుండా చుడాలని వివరించారు. గ్రామాలలో పారిశుధ్య కార్యక్రమాలు, తాగునీటి వసతుల తదితర అంశాలపై వివరాలు తెలుసుకుని పలు సూచనలు చేశారు. ఈ కార్యక్రమంలోఏపిఓ సుధాకర్‌రెడ్డి, పంచాయతీ కార్యదర్శులు నిట్టు కిషన్‌రావు, కవిత, దివ్య, నరేష్, ఉపాధి హామీ సిబ్బంది, పంచాయతీ కార్యదర్శులు పాల్గొన్నారు.

సైన్స్ ప్రతిభ పురస్కారాలు పంపిణీ



గెలుపొందిన విద్యార్థులకు బహుమతులు అందజేత

నవతెలంగాణ-మోర్తాడ్

జాతీయ సైన్స్ దినోత్సవాన్ని పురస్కరించుకొని స్థానిక జడ్పిహెచ్ఎస్ బాలికల పాఠశాలలో మండలస్థాయి సైన్స్ ప్రతిభ పరీక్షలు నిర్వహించినట్లు పాఠశాల ప్రధానోపాధ్యాయుడు తెలిపారు. ఈ పరీక్షలలో ఎ.శ్రీహిత సుంకెట్ ప్రథమ బహుమతి, దొనకల్ జడ్పీ హెచ్ఎస్ పాఠశాలకు చెందిన కే హారిక ద్వితీయ బహుమతి పొందినట్లు తెలిపారు. మండల స్థాయిలో ఉత్తమ ప్రతిభ కనబరిచిన విద్యార్థులను జిల్లా స్థాయి పోటీలకు పంపనున్నట్లు వివరించారు. ఈ కార్యక్రమంలో సైన్స్ ఉపాధ్యాయులు రవీందర్, విష్ణువర్ధన్, వివిధ పాఠశాలల ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

రాజ్యాంగ మౌలిక నిర్మాణాన్ని పార్లమెంట్ తొలగించలేదు

నవతెలంగాణ-డిచ్‌పల్లి

సెక్యులరిజం, ఫెడరలిజం జుడీషియల్ రివ్యూ అనేవి రాజ్యాంగ మౌలిక అంశాలని, దానిని పార్లమెంట్ తొలగించటానికి వీలులేదని జన విజ్ఞాన వేదిక రాష్ట్ర అధ్యక్షులు నర్రా రామారావు తెలిపారు. రాజ్యాంగ ప్రచార ఐక్య వేదిక ప్రణాళికలో భాగంగా శనివారం మండలంలోని సుద్దపల్లి బాలికల గురుకుల పాఠశాలలో నిర్వహించిన కార్యక్రమంలో ఆయన మాట్లాడుతూ.. 1976లో సుప్రీంకోర్టు కేశవానంద భారతి, కేరళ కేసులో ఈ చారిత్రాత్మకమైన తీర్పు ఇచ్చిందని వివరించారు. మతాన్ని రాజకీయాల్లోనికి తీసుకురాకుండా ఉండటమే సెక్యులరిజమని, దానికి తూట్లు పొడిచే విధంగా దేశాధినేతలు మతపరమైన విషయాలలో పాల్గొనటం సెక్యులరిజాన్ని వెక్కిరించటమేనని అన్నారు. బర్ధిపూర్ సహకార సొసైటీ చైర్మన్ కొసరాజు రామకృష్ణ మాట్లాడుతూ.. భారత రాజ్యాంగంతో లెజిస్లేచర్, ఎక్స్‌క్లూజివ్ జుడిషియర్, స్వతంత్ర విభాగాలని పేర్కొన్నారు. మండల కన్వీనర్ తలారి సాయన్న మాట్లాడుతూ.. రాజ్యాంగం అందరికీ చదువు కావాలని చెప్పిందని అన్నారు. కార్యక్రమంలో ఇంచార్జ్ ప్రిన్సిపాల్ వనిత, అధ్యాపకులు, విద్యార్థులు పాల్గొన్నారు.



మాట్లాడుతున్న జనవిజ్ఞాన వేదిక రాష్ట్ర అధ్యక్షులు నర్రా రామారావు

రాష్ట్రస్థాయి పోటీలకు ఎంపిక



నవతెలంగాణ-నందిపేట్

రాష్ట్రస్థాయి పోటీలకు నియోలిటిల్ ఫ్లవర్ విద్యార్థులు ఎంపికయ్యారు. శనివారం జిల్లాలోని రాజీవ్‌గాంధీ ఆడిటోరియంలో నిర్వహించిన విశ్వం ఎడ్యుటెక్ సొల్యూషన్ అబాకాస్ వేదిక మ్యాస్ పోటీలు నిర్వహించారు. ఆరుగురు విద్యార్థులు జిల్లాస్థాయి నుంచి రాష్ట్రస్థాయికి ఎంపిక కావడం చాలా సంతోషంగా ఉందని, వారు ఈ నెల 25న రాష్ట్రస్థాయి పోటీల్లో పాల్గొంటారని కరెస్పాండెంట్ అరుణ్ తెలిపారు. వీరిని ఉపాధ్యాయులు అభినందించారు.

అంక్సాపూర్ ఉన్నత పాఠశాలలో సైన్స్ దినోత్సవం

నవతెలంగాణ-(వేల్పూర్)ఆర్మూర్

మండలంలోని అంక్సాపూర్ ఉన్నత పాఠశాలలో జాతీయ సైన్స్ దినోత్సవ కార్యక్రమంలో భాగంగా భౌతిక శాస్త్ర ఉపాధ్యాయ బృందం శనివారం ఆన్లైన్ పరీక్షలు నిర్వహించారు. మండల కేంద్రానికి చెందిన రితీష్ అనే విద్యార్థి, మండలంలోని కోమన్‌పల్లి పాఠశాలకు చెందిన సహస్ర అనే విద్యార్థిని గెలుపొంది ఈనెల 20వ తేదీన జిల్లాస్థాయి పోటీలలో పాల్గొంటున్నారని భౌతిక శాస్త్ర సంఘం అధ్యక్షులు పసుపుల రఘునాథ్ తెలిపారు. ఈ సందర్భంగా హెడ్‌మాస్టర్ హరిచరణ్, భౌతిక, రసాయన, జీవశాస్త్ర ఉపాధ్యాయులు మనోహర్, రవిచందర్, కవిత, సునీత తదితరులు పాల్గొన్నారు.

22న ఇసుక వేలం పాట

నవతెలంగాణ-రెంజల్

మండలంలో అక్రమంగా టిప్పర్లు, ట్రాక్టర్లపై తరలిస్తున్న తరుణంలో సీజ్ చేసిన ఇసుక నిల్వలను ఈనెల 22న వేలంపాట నిర్వహిస్తున్నట్లు తహసిల్దార్ ఎంఎ ఖలీమ్ పేర్కొన్నారు. ట్రాక్టర్లకు 3000 రూపాయలు, టిప్పర్లకు 20 వేల రూపాయల ధరావత్తులు చెల్లించి వేలంపాటలో పాల్గొనాలని ఆయన కోరారు. రెండు ట్రాక్టర్ల ఇసుక తహసీల్దార్ కార్యాలయం ఆవరణలో వేరువేరుగా ఉంచడం జరిగిందని, టిప్పర్లకు సంబంధించిన ఇసుక పేపర్‌మిల్ గ్రామ శివారులో సీజ్ చేసినట్లు ఆయన పేర్కొన్నారు. ఆసక్తి గలవారు ఈనెల 22న తహసిల్దార్ కార్యాలయంలో 12:30 నిమిషాలకు వేలంపాటలో పాల్గొనాలని ఆయన కోరారు.

బాధిత కుటుంబాలను పరామర్శించిన సునీల్ కుమార్

నవతెలంగాణ-కమ్మర్‌పల్లి

వేల్పూర్ మండలంలోని పలు గ్రామాల్లో బాధిత కుటుంబాలను కాంగ్రెస్ పార్టీ బాల్కొండ నియోజకవర్గ ఇంచార్జ్ ముత్యాల సునీల్ కుమార్ శనివారం పరామర్శించారు. రామన్నపేట్ గ్రామంలో భూమారెడ్డి సతీమణి చనిపోవడంతో వారి కుటుంబ సభ్యులను పరామర్శించారు. వాడి గ్రామంలో కాంగ్రెస్ కార్యకర్త సుమన్ మరణించడంతో వారి కుటుంబ సభ్యులను పరామర్శించారు. పడగల్ గ్రామంలో కాంగ్రెస్ నాయకుడు రాజముత్యం తండ్రి మృతి చెందడంతో వారి కుటుంబ సభ్యులను పరామర్శించారు. ఈ సందర్భంగా బాధిత కుటుంబ సభ్యులకు తన ప్రగాఢ సానుభూతిని వ్యక్తం చేశారు. కార్యక్రమంలో సునీల్ యువసేన నాయకులు పాలెపు నరసయ్య, కాంగ్రెస్ పార్టీ మండల నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.



బాధిత కుటుంబాన్ని పరామర్శిస్తున్న సునీల్‌కుమార్

ఆక్స్‌ఫర్డ్ పాఠశాలలో ఘనంగా ఫుడ్‌ఫెస్ట్

నవతెలంగాణ-ఆర్మూర్

పట్టణ శివారులోని గాంధీనగర్‌లో గల ఆక్స్‌ఫర్డ్ పాఠశాలలో శనివారం ఫుడ్‌ఫెస్ట్ కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో చిన్నారులందరూ సుమారుగా 20 రాష్ట్రాల వేషధారణలో అలంకరించుకుని, 20 రాష్ట్రాలకు సంబంధించిన ప్రత్యేక వంటకాలను పరిచయం చేశారు. పాఠశాల పరిపాలన అధికారిని పద్మ మాట్లాడుతూ.. 'వివాహ భోజనంబు వింతైన వంటకంబు'అనే మాటకు ఏమాత్రం తోసిపోకుండా చిన్నారులందరూ గుమగుమలాడే వంటకాలను అమ్మారని తెలిపారు. ఆహారం అమ్మడం ద్వారా వచ్చిన డబ్బులను స్వచ్ఛంద సంస్థలకు విరాళంగా ఇస్తామని తెలిపారు. కార్యక్రమంలో ఉపాధ్యాయుని, ఉపాధ్యాయులు, విద్యార్థులు, తదితరులు పాల్గొన్నారు.



మాక్లూర్ ఉర్దూ పాఠశాలలో టాలెంట్ టెస్ట్



నవతెలంగాణ-మాక్లూర్

మండల కేంద్రంలోని ఉర్దూ పాఠశాలలో మండల విద్యార్థులకు ఫిజికల్ సైన్స్, బయోసైన్స్ టాలెంట్ టెస్ట్‌ను శనివారం నిర్వహించారు. మండలంలోని వివిధ పాఠశాలల నుంచి వచ్చిన విద్యార్థిని, విద్యార్థులతో ఆన్‌లైన్ టెస్ట్ నిర్వహించారు. ఇందులో ఉత్తీర్ణత సాధించిన ఆర్.మనోజ్ఞ, మానిక్‌భండార్, ఎస్.అర్జున్ మదన్‌పల్లి, డి.స్వేచ్ఛ మదన్‌పల్లి పాఠశాలలకు చెందిన విద్యార్థులను అభినందించారు. కార్యక్రమంలో వివిధ గ్రామాల అధ్యాపకులు, విద్యార్థులు పాల్గొన్నారు.

నవతెలంగాణ
నిజామాబాద్-కామారెడ్డి
ఆదివారం | ఫిబ్రవరి 18, 2024 | www.navatelangana.com

రెండు ఇసుక ట్రాక్టర్లు పట్టివేత



నవతెలంగాణ-ధర్పల్లి

మండలంలోని రేకులపల్లి గ్రామంలో శుక్రవారం రాత్రి అక్రమంగా ఇసుక తరలిస్తున్న ఓ ట్రాక్టర్‌ను, అలాగే శనివారం ఉదయం రామడుగు గ్రామంలో అక్రమంగా ఇసుక తరలిస్తున్న మరో ట్రాక్టర్‌ను పట్టుకొని పోలీస్‌స్టేషన్‌కు తరలించినట్లు ఎస్ఐ వంశీ కృష్ణరెడ్డి తెలిపారు. పోలీసులు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నారు.

మున్సిపల్ కమిషనర్‌కు సన్మానం



నవతెలంగాణ-ఆర్మూర్

పట్టణానికి నూతన మున్సిపల్ కమిషనర్‌గా బాధ్యతలు స్వీకరించిన రాజును శనివారం మర్యాదపూర్వకంగా కలిసి శాలువాతో సన్మానించారు. పట్టణ అధ్యక్షులు పూజ నరేందర్ మాట్లాడుతూ.. ఆర్మూర్ పట్టణంలో దోమల బెడద చాలా ఉందని, దీనిపై ప్రత్యేక చర్యలు తీసుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో యువజన కమిటీ అధ్యక్షులు గుంజల పృథ్వీ, యువజన మండల అధ్యక్షులు అగ్గు క్రాంతి, 30వ వార్డు యువజన అధ్యక్షులు మాక్లూర్ రాజు, మీర శ్రావణ్ తదితరులు పాల్గొన్నారు.

ఘనంగా కేసీఆర్ జన్మదిన వేడుకలు

- జిల్లా వ్యాప్తంగా కేక్ కటింగ్‌లు
- నిజామాబాద్ రూరల్ నియోజకవర్గంలో బాజిరెడ్డి గోవర్ధన్ జన్మదిన వేడుకలు

నవతెలంగాణ-విలేకరుల బృందం

తెలంగాణ మాజీ ముఖ్యమంత్రి, బిఆర్ఎస్ పార్టీ అధినేత కేసిఆర్ జన్మదిన వేడుకలను శనివారం పలు మండలాల్లో ఆపార్టీ శ్రేణులు ఘనంగా నిర్వహించారు.

పార్టీకి పునర్జీవం పోస్తాం

కంఠేశ్వర్: తెలంగాణ రాష్ట్ర సాధకుడు, తొలి ముఖ్యమంత్రి కెసిఆర్ 70వ జన్మదిన సందర్భంగా బి.ఆర్.యస్ జిల్లా కార్యాలయంలో కేక్ కట్ చేసి శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా నిర్వహించిన అర్బన్ నియోజకవర్గ ఆత్మీయ సమ్మేళనంలో కార్యకర్తలను ఉద్దేశించి మాట్లాడుతూ.. పార్టీని నమ్ముకుని వెన్నంటే ఉండే కార్యకర్తలకు, నాయకులకు ప్రాధాన్యత ఇస్తామన్నారు. యువకులతో పార్టీకి పునర్జీవం తెస్తామని ప్రతి కార్యకర్తకు అండగా ఉంటామని భరోసానిచ్చారు. కార్యక్రమంలో మాజీ నుడా చైర్మెన్ ప్రభాకర్‌రెడ్డి, నగర అధ్యక్షులు సిర్ప రాజు, సీనియర్ నాయకులు సుజిత్‌సింగ్ ఠాకూర్, సత్యప్రకాష్, రవిచందర్, దండు చంద్రశేఖర్, దారం సాయిలు, మాయావర్ సాయి రాం, దండు రాజేంద్రప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.



కంఠేశ్వర్: మాట్లాడుతున్న మాజీ ఎమ్మెల్యే బిగాల గణేశ్‌గుప్త



కమ్మర్‌పల్లిలో కేక్ కట్ చేస్తున్న నాయకులు

వర్ని : వర్ని ఉమ్మడి మండల కేంద్రాల్లో బీఆర్ఎస్ పార్టీల ప్రజాప్రతినిధులు, కార్యకర్తలు ఘనంగా కేసీఆర్ జన్మదిన వేడుకలు నిర్వహించారు. కార్యక్రమంలో మాజీ సర్పంచులు కర్లం సాయిరెడ్డి, సత్యానారాయణ, దేవిసింగ్, మండల అధ్యక్షులు మూడు అంబర్ సింగ్, సాయి గుండా, రామ్‌రెడ్డి, నరహరి తదితరులు పాల్గొన్నారు.

నందిపేట్ : మండలంలోని వెల్మల్ గ్రామంలో తెలంగాణ తొలి ముఖ్యమంత్రి మాజీ సీఎం కల్వకుంట్ల చంద్రశేఖర్ రావు 70వ జన్మదిన వేడుకలు బీఆర్ఎస్ నాయకులు ఘనంగా నిర్వహించారు. కార్యక్రమంలో గ్రామ అధ్యక్షుడు తల్వేద రాము, జిల్లా విజిలెన్స్ మానిటరింగ్ సభ్యులు రాజన్న, మాజీ ఎంపీటీసీలు శ్రీధర్, జాన్, సీనియర్ నాయకులు కేజీ సురేష్, దారం సురేష్, గంగాధర్, పోతన్న, ముత్యం, అశోక్, శ్రీను, సాగర్, సంతోష్ తదితరులు పాల్గొన్నారు.

ఎడపల్లి : మండలంలోని పలు గ్రామాలలో కెసిఆర్ జన్మదిన వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఎంపీపీ కే శ్రీనివాస్, వైస్ ఎంపీపీ ఇమ్రాన్‌ఖాన్ తదితరులు పాల్గొన్నారు.

కమ్మర్‌పల్లి : మండల కేంద్రంలోని బిఆర్ఎస్ మండల పార్టీ కార్యాలయంలో అధ్యక్షులు రేగుంట దేవేందర్ ఆధ్వర్యంలో కేక్ కట్ చేసి సంబురాలు జరుపుకున్నారు. కార్యక్రమంలో ఎంపిటిసీ సభ్యుడు మైలారం సుధాకర్, నాయకులు బద్దం రాజేశ్వర్,అహ్మద్ హుస్సేన్, రేంజర్ల మహేందర్, కొత్తపల్లి రఘు, సంత రాజేశ్వర్, అవారి గంగారెడ్డి, సుంకరి మురళి, కటికే శ్రీను, తదితరులు పాల్గొన్నారు.

బాల్కొండ : బాల్కొండ ఎమ్మెల్యే వేముల ప్రశాంత్‌రెడ్డి నాయకత్వంలో మాజీ ముఖ్యమంత్రి కేసీఆర్ జన్మదిన వేడుకలు మండల పార్టీ అధ్యక్షుడు బద్దం ప్రవీణ్ రెడ్డి ఆధ్వర్యంలో మండల కేంద్రంలోని బిఆర్ఎస్ పార్టీ కార్యాలయంలో నిర్వహించారు. వైస్ ఎంపీపీ శ్రీకాంత్ యాదవ్, మండల ప్రధాన కార్యదర్శి పుప్పాల విద్యా సాగర్ తదితరులు పాల్గొన్నారు.

కోటగిరి : మండల కేంద్రంలోని అంబేద్కర్ చౌరస్తాలో చంద్రశేఖర్‌రావు జన్మదిన వేడుకలు నిర్వహించారు. కార్యక్రమంలో ఉమ్మడి మండల బిఆర్ఎస్ అధ్యక్షులు ఏజాస్ ఖాన్, మాజీ సర్పంచ్ ఫోరం అధ్యక్షులు పత్తి లక్ష్మణ్, వైస్ ఎంపీపీ బాల్ థాకరే తదితరులు పాల్గొన్నారు.

బోధన్ : మాజీ ముఖ్యమంత్రి కేసీఆర్ 70 జన్మదిన వేడుకలను బోధన్ మండలంలో బీఆర్ఎస్ నాయకులు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా పెంటఖుర్దు గ్రామంలో టీఆర్ఎస్ నాయకులు శివ సాయి పటేల్, పెంటఖుర్దు క్యాంపు మాజీ సర్పంచ్ శ్రీనివాసరావు ఆధ్వర్యంలో మాజీ సీఎం కేసీఆర్ జన్మదిన వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా కేక్ కట్ చేసి సంబరాలు నిర్వహించారు. కార్యక్రమంలో టిఆర్ఎస్ నాయకులు ,కార్యకర్తలు పాల్గొన్నారు.

బోధన్ పట్టణంలో.. అనంతరం బోధన్ పట్టణ బీఆర్ఎస్ నాయకులు మాజీ సీఎం కేసీఆర్ జన్మదిన సందర్భంగా ప్రభుత్వ ఆసుపత్రిలో రోగులకు పండ్లు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో పట్టణ అధ్యక్షులు రవీందర్ యాదవ్ , ఫ్లోర్ లీడర్ బెంజర్ గంగారాం, కౌన్సిలర్స్ కొండ్రా పద్మ నక్క లింగారెడ్డి, సీనియర్ నాయకులు అబ్దుల్ రజాక్, రవిశంకర్ గౌడ్ పాల్గొన్నారు.

రెంజల్ : మండల కేంద్రంలోని ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో కల్వకుంట్ల చంద్రశేఖర్‌రావు జన్మదిన వేడుకలను బీఆర్ఎస్ పార్టీ నాయకులు ఘనంగా నిర్వహించారు. ఆరోగ్య కేంద్రం ఆవరణలో కేక్ కట్ చేసి, రోగులకు పండ్లు పంపిణీ చేశారు.

డిచ్‌పల్లి : మాజీ సీఎం కేసీఆర్, మాజీ ఆర్టీసీ చైర్మన్, నిజామాబాద్ రూరల్ మాజీ ఎమ్మెల్యే బాజిరెడ్డి గోవర్ధన్ జన్మదిన వేడుకలను డిచ్‌పల్లి, ఇందల్‌వాయి మండలాల్లో బీఆర్ఎస్ మండల నాయకులు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా డిచ్‌పల్లిలోని 30 పడకల ఆసుపత్రి ఎదుట కేక్ కట్‌చేసి సంబరాలు జరుపుకున్నారు. అనంతరం అసుపత్రిలో రోగులకు పండ్లు పంపిణి చేశారు. ఇందల్‌వాయి మండల కేంద్రంలోని పెట్రోల్ బంక్ వద్ద ఎంపీపీ బాదవత్ రమేష్ నాయక్, బీఆర్ఎస్ మండల అధ్యక్షులు చిలువేరి గంగదాస్ ఆధ్వర్యంలో కేక్‌లను కట్ చేసి జన్మదిన వేడుకలు ఘనంగా నిర్వహించారు.

నిజామాబాద్ రూరల్ : నిజామాబాద్ రూరల్ మాజీ ఎమ్మెల్యే బాజిరెడ్డి గోవర్ధన్ పుట్టినరోజు వేడుకలను ఘనంగా నిర్వహించారు. కార్యక్రమంలో మండల అధ్యక్షుడు మీసాల మధుకర్‌రావు, ఎంపిపి అనుష ప్రేమ్‌నాయక్, వైస్ ఎంపీపీ అన్నం సాయిలు, గుండారం పిఎసిఎస్ చైర్మన్ శ్రీధర్ కార్యకర్తలు పాల్గొన్నారు.

మోపాల్ : మండల కేంద్రంలోని తెలంగాణ తల్లి విగ్రహం వద్ద జెడ్పిటిసి కమలా నరేష్, ఎంపీపీ లతా కన్నీరం, బీఆర్ఎస్ మండల అధ్యక్షుడు మోచ్చ శ్రీనివాస్ ఆధ్వర్యంలో మాజీ ఎమ్మెల్యే బాజిరెడ్డి గోవర్ధన్, మాజీ సీఎం కేసీఆర్ పుట్టినరోజు వేడుకలను ఘనంగా నిర్వహించారు. కార్యక్రమంలో న్యాల్కల్ శ్రీనివాసరావు, బాడ్సి సొసైటీ చైర్మన్ నిమ్మల మోహన్‌రెడ్డి, మోపాల్ సొసైటీ చైర్మన్ ఉమాపతిరావు, మాజీ సర్పంచులు తదితరులు పాల్గొన్నారు.

సిరికొండ : మండల కేంద్రంలోని తెలంగాణ చౌరస్తాలో మాజీ సీఎం కెసిఆర్, రూరల్ మాజీ ఎమ్మెల్యే బాజిరెడ్డి గోవర్ధన్ పుట్టినరోజు సందర్భంగా కేక్ కట్ చేసి శుభాకాంక్షలు తెలియజేశారు. కార్యక్రమంలో జడ్పీటీసీ మాన్సింగ్, మండల అధ్యక్షుడు నారబోయిన శ్రీనివాస్, గ్రామశాఖ అధ్యక్షుడు సంతోష్‌రెడ్డి, వైస్ ఎంపీపీ తోట రాజన్న, అన్సర్, సర్పంచ్‌లు, ఎంపీటీసీలు తదితరులు పాల్గొన్నారు

ధర్పల్లి : మాజీ ముఖ్యమంత్రి కేసీఆర్, మాజీ రూరల్ ఎమ్మెల్యే బాజిరెడ్డి గోవర్ధన్ పుట్టిన రోజు వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఎంపీపీ నల్ల సారిక హన్మంత్‌రెడ్డి ఆధ్వర్యంలో మండల కేంద్రంలోని కస్తూర్బా పాఠశాలలో విద్యార్థుల మధ్య కేక్ చేసి స్వీట్లు పంపిణీ చేశారు. మైలారం గ్రామంలో యూత్ నాయకుడు సోమా శేఖర్ ఆధ్వర్యంలో ప్రభుత్వ పాఠశాలలోని విద్యార్థులకు పలకలు, పుస్తకాలు పంపిణీ చేశారు. కార్యక్రమంలో మండలాధ్యక్షుడు మహిపాల్ యాదవ్, సొసైటీ చైర్మెన్లు తదితరులు పాల్గొన్నారు.

జక్రాన్‌పల్లి : మండలంలోని సికింద్రాపూర్ గ్రామ జడ్పీహెచ్ఎస్ ఉన్నత పాఠశాలలోని విద్యార్థుల మధ్య తెలంగాణ మాజీ ముఖ్యమంత్రి కెసిఆర్, మాజీ ఎమ్మెల్యే బాజిరెడ్డి గోవర్ధన్ పుట్టినరోజు వేడుకల సందర్భంగా కేక్ కట్ చేసి పండ్లు పంపిణీ చేశారు. కార్యక్రమంలో సికింద్రాపూర్ మాజీ ఉపసర్పంచ్ అప్పల అరుణ్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.



ధర్పల్లిలో...



బోధన్‌లో...



డిచ్‌పల్లిలో...



రెంజల్‌లో...

డీటీఎఫ్ జిల్లా కార్యదర్శి ఆర్.రాజన్న ఆకస్మిక మృతి

- అంతిమయాత్రలో పాల్గొన్న ఉన్నత విద్యామండలి చైర్మన్ ఆర్.లింబాద్రి

నవతెలంగాణ-జక్రాన్‌పల్లి/ఆర్మూర్



(ఫైల్)

మండలంలోని మనోహరాబాద్ గ్రామానికి చెందిన డీటీఎఫ్ జిల్లా కార్యదర్శి ఆర్.రాజన్న ఆకస్మికంగా మృతి చెందాడు. ఆర్మూర్ మున్సిపల్ పరిధిలోని మామిడిపల్లి శివారు గాంధీనగర్ ప్రభుత్వ పాఠశాలలో ఉపాధ్యాయునిగా పనిచేస్తున్న ఆర్.రాజన్న శుక్రవారం రాత్రి గుండెపోటుతో మరణించారు. జక్రాన్‌పల్లి మండల పరిధిలో మనోహరాబాద్ గ్రామానికి చెందిన డిటిఎఫ్ జిల్లా కార్యదర్శిగా నిర్విరామ పోరాటం చేసి హైదరాబాద్‌లోని ఒక ప్రైవేట్ ఆస్పత్రిలో చికిత్స పొందుతూ తుది శ్వాస వదిలారు. తాను నమ్ముకున్న సిద్ధాంతాం కొరకు అలుపెరుగని పోరాటం స్ఫూర్తిని ప్రదర్శిస్తూ, కడు, చివరి వరకు కూడా సమాజహితము కొరకు పనిచేసిన జిల్లా డిటిఎఫ్ కార్యదర్శి ఆర్.రాజన్న అని, అతని ఆకస్మిక మృతి, ఉపాధ్యాయ సంఘాలకు, సహచరులకు, సమాజానికి తీరని లోటని ఉన్నత విద్యా మండలి చైర్మన్ ఆర్.లింబాద్రి, జిల్లా సాంఘిక సంక్షేమ శాఖ సహాయ కార్యదర్శి రాజా గంగారాం, ప్రజాపంథా జిల్లా కార్యదర్శి ప్రభాకర్, ఏఐకేఎంఎస్ జిల్లా కార్యదర్శి బి.దేవారం, డిటిఎఫ్ రాష్ట్ర కార్యదర్శి, రాష్ట్ర కార్యవర్గ సిబ్బంది, పలువురు అంతిమయాత్రలో పాల్గొని అతని సేవలను గుర్తు చేసుకుంటూ పోరాట స్ఫూర్తిని కొనియాడుతూ స్మరించుకున్నారు. ఈ అంతిమయాత్రలో ఉన్నత విద్యా మండలి చైర్మన్ ఆర్.లింబాద్రి, పిఆర్‌టియు జిల్లా అధ్యక్షుడు ప్రవీణ్‌రెడ్డి, డి.టి.ఎఫ్ జిల్లా అధ్యక్షుడు ఎం.బాలయ్య, ఆర్మూర్ ప్రభుత్వ ఆసుపత్రి సూపరిండెంట్ డాక్టర్ రమేష్, వేల్పూర్ ప్రభుత్వ ఆసుపత్రి అధికారి డాక్టర్ అశోక్, బిజెపి పార్టీ జిల్లా కిసాన్ మోర్చా అధ్యక్షుడు పి. తిరుపతిరెడ్డి, జక్రాన్‌పల్లి మండలం విద్య అధికారి శ్రీనివాస్, ఉపాధ్యాయులు రాజేందర్ గౌడ్, జంగం అశోక్, అంకం నరేష్ తదితరులు పాల్గొన్నారు.

అతిథి అధ్యాపకులకు వేతనం, ఆటో రెన్యూవల్ కల్పించాలి

నవతెలంగాణ-నిజామాబాద్ సిటీ



రాష్ట్రవ్యాప్తంగా డిగ్రీ కళాశాలలో పనిచేస్తున్న అతిథి అధ్యాపకులకు 12 నెలల వేతనం, ఆటో రెన్యూవల్ అవకాశం కల్పించాలని, కాంగ్రెస్ మ్యానిఫెస్టోలో పొందుపర్చిన విధంగా హామీని అమలు చేయాలని అతిథి అధ్యాపక సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి సంతోష్ కుమార్ గౌడ్ కోరారు. శనివారం ఎమ్మెల్సీ మహేశ్ కుమార్‌గౌడ్‌ను నగరంలోని వినాయక్‌నగర్‌లో ఆయన ఇంట్లో కలిసి వినతిపత్రాన్ని అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. ఎమ్మెల్సీ సానుకూలంగా స్పందించినట్లు, త్వరలో తమ సమస్యలపై ముఖ్యమంత్రితో చర్చించనున్నట్లు చెప్పారని సంతోష్ పేర్కొన్నారు. అతిథి అధ్యాపకులు మహేష్ కుమార్, పద్మారావు, చంద్రిక, సవిత తదితరులు పాల్గొన్నారు.

సిరికొండ పీఏసీఎస్ ఇంచార్జి అధ్యక్షుడిగా నాయిడి చిన్నారెడ్డి



బాధ్యతలు చేపడుతున్న చిన్నారెడ్డి

నవతెలంగాణ-సిరికొండ

సిరికొండ పీఏసీఎస్ ఇంచార్జి అధ్యక్షుడిగా నాయిడి చిన్నారెడ్డి భాధ్యతలు చేపట్టారు. మండలంలోని పీఏసీఎస్ అధ్యక్ష పదవికి ఇన్చార్జిగా సొసైటీ డైరెక్టర్ నాయిడి చిన్నారెడ్డిని నియమిస్తూ శనివారం ఉత్తర్వులు జారీ చేశారు. గత నెల 12వరకు సొసైటీ పరిధిలో 13 మంది డైరెక్టర్లు ఉండగా 9 మంది సొసైటీ డైరెక్టర్లు కలిసి అవిశ్వాస తీర్మానపత్రాన్ని డిసిఓ సింహాచలానికి అందజేశారు. ఈ నెల 9వ తేదీన చైర్మన్ కార్యాలయంలో 11 మంది డైరెక్టర్లతో జిల్లా సహకార ప్రత్యేక సమావేశం నిర్వహించారు. సొసైటీ డైరెక్టర్లు ఇచ్చిన అవిశ్వాస తీర్మానం ఫిర్యాదు మేరకు ఒకరిద్దరు మినహా మిగిలిన వారంతా చైర్మన్ గంగారెడ్డి, వైస్ చైర్మన్ ఫిలిం ఇద్దరిపై అవిశ్వాస తీర్మానానికి మద్దతుగా డైరెక్టర్లు చేతులెత్తారు. కోర్టు నుంచి వచ్చిన ఉత్తర్వుల మేరకు ఈనెల 15న ఫలితాలు విడుదల చేయాలని తెలిపిన విషయం విదితమే. సొసైటీ సీఈఓ మహమ్మద్ అలీ మాట్లాడుతూ.. నిజామాబాద్ జిల్లా మేనేజింగ్ కమిటీ సభ్యులు టిసిఎస్ చట్టం 1964 సెక్షన్ 34-ఎ(2) ప్రకారం అధ్యక్షుడికి వ్యతిరేకంగా అవిశ్వాస తీర్మానాన్ని తరలించడానికి నోటీసు సమర్పించినట్లు అధ్యక్షుడు మైలారం గంగారెడ్డి, ఉపాధ్యక్షుడు అయితే ప్రకాష్‌పై టిసిఎస్ చట్టం 1964లోని 241ఎ(4) కమిటీలోని మొత్తం ఎన్నికైన (13) మంది సభ్యులలో (10) మంది మద్దతుతో వీరిని తొలగించాలని ఆదేశాలు జారీ చేశారని జాయింట్ రిజిస్ట్రార్/జిల్లా సహకార అధికారి ఆదేశాల మేరకు నేటి నుండి అధ్యక్ష పదవికి ఎన్నికల నిర్వహించే వరకు సిరికొండ పిసిఎస్ లిమిటెడ్ అధ్యక్ష పదవికి సొసైటీ డైరెక్టర్ నాయుడు చిన్నారెడ్డి ఇన్చార్జిగా వ్యవహరిస్తాడని తెలిపారు.

సంక్షేమ పథకాలను సద్వినియోగం చేసుకోవాలి

- వికలాంగులకు త్రిచక్ర వాహనాలను పంపిణీ చేసిన ఎమ్మెల్యే

నవతెలంగాణ-బోధన్

ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ పథకాలను సద్వినియోగం చేసుకోవాలని బోధన్ ఎమ్మెల్యే పొద్దుటూరు సుదర్శన్‌రెడ్డి అన్నారు. ఐసిడిఎస్ ఆధ్వర్యంలో శనివారం బోధన్ పట్టణంలో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో డిగ్రీ చదివి నిరుద్యోగులుగా ఉన్న ఐదుగురు దివ్యాంగులకు మూడు చక్రాల వాహనాలను అందించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ దివ్యాంగుల సంక్షేమం కోసం ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ పథకాలను సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. ఐసిడిఎస్ ఆధ్వర్యంలో నిర్వహించే కార్యక్రమాలను ప్రతి ఒక్కరికి అందేలా నిర్వహించాలని సిబ్బందికి సూచించారు. స్త్రీలకు, చిన్నారులకు అందిస్తున్న సేవలను పకడ్బందీగా నిర్వహించాలని, విధులను నిర్లక్ష్యం చేయవద్దని అన్నారు. అనంతరం పలు గ్రామాలకు చెందిన ఇతర పార్టీలకు చెందిన కార్యకర్తలు కాంగ్రెస్ పార్టీలో చేరడంతో వారికి పార్టీ కండువా వేసి ఆహ్వానించారు. కార్యక్రమంలో నాయకులు గంగా శంకర్, పాషామోయినోద్దిన్, రవీందర్ రెడ్డి, అల్లె రమేష్, గంగాధర్, ఐసిడిఎస్ అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.

బోధన్ రైల్వే సమస్యలు పరిష్కరించాలని ఎమ్మెల్యేకు వినతి

బోధన్ పట్టణంలో శనివారం పలు కార్యక్రమాలలో పాల్గొన్న ఎమ్మెల్యే సుదర్శన్ రెడ్డికి బోధన్ రైల్వే సమస్యలను పరిష్కరించాలని కోరుతూ విద్యార్థి జేఏసీ ఆధ్వర్యంలో నాయకులు వినతిపత్రాన్ని అందజేశారు. ఈ సందర్భంగా విద్యార్థి జేఏసీ నాయకులు శివకుమార్ మాట్లాడుతూ బోధన్ రైల్వే స్టేషన్ పరిధిలోని శేఖర్‌నగర్, ఎడపల్లి రైల్వేస్టేషన్లను పునరుద్ధరించాలని కోరారు. గత సంవత్సరకాలంగా బోధన్‌కు వస్తున్న రాయలసీమ ఎక్స్‌ప్రెస్ రైలుకు రైల్వే టికెట్లు కొనుగోలు సౌకర్యం ఏర్పాటు చేయాలని దాంతో ప్రయాణికులకు ఎంతో సౌకర్యంగా ఉంటుందన్నారు. బోధన్-బీదర్ రైల్వేలైన్ ప్రతిపాదన, బోధన్, ఎడపల్లి, జానకంపేట్ రైల్వే ఓవర్ బ్రిడ్జిల నిర్మాణానికి కృషి చేయాలని కోరారు. ఈ సమస్యలపై ఎమ్మెల్యే సుదర్శన్‌రెడ్డి అనుకూలంగా స్పందించి బోధన్ రైల్వే సమస్యలపై దక్షిణ మధ్య రైల్వే జనరల్ మేనేజర్ దృష్టికి తీసుకువెళ్తామని ఆయన హామీ ఇచ్చినట్లు తెలిపారు.

ఎడపల్లిలో ఎమ్మెల్యేకు స్వాగతం..

ఎడపల్లి : మండల కేంద్రంలోని పాత బస్టాండ్ సమీపంలో ఛత్రపతి శివాజీ మహారాజ్ విగ్రహ ఆవిష్కరణ ఈ నెల 19న ఉన్నందున బోధన్ ఎమ్మెల్యే పొద్దుటూరి సుదర్శన్‌రెడ్డి మండల కేంద్రంలోని పాత బస్టాండ్ సమీపంలో యువకులు ఏర్పాటు చేసిన విగ్రహాన్ని పరిశీలించారు. కాంగ్రెస్ మండలాధ్యక్షులు పులి శ్రీనివాసరావు, జిల్లా నాయకులు బిల్లా రామ్మోహన్, కాంగ్రెస్ పార్టీ మండల కోశాధికారి బొబ్బిలి శ్రీనివాస్, బోధన్ నియోజకవర్గం యువజన అధ్యక్షులు ఫారాన్, జిల్లా పరిషత్ అధ్యక్షురాలు రజిత ఎల్లయ్య యాదవ్, గ్రామ యువకులు మల్లెపూలు శ్రీనివాస్, కందగట్ల రామచందర్, చేతన్, గంగాధర్ ఎడపల్లి గ్రామ పెద్దలు యువకులు తదితరులు పాల్గొన్నారు.



ఎడపల్లి : మాట్లాడుతున్న ఎమ్మెల్యే

డబుల్ పేర వసూళ్లు

- ఇండ్లు ఇప్పిస్తామని మోసం
- లబోదిబోమంటున్న బాధితులు

నవతెలంగాణ-మద్నూర్

మద్నూర్ ఉమ్మడి మండలంలో పేదల అమాయకత్వాన్ని ఆసరాగా చేసుకున్న కొందరు కాంట్రాక్టర్లు డబుల్ ఇండ్లు ఇప్పిస్తామని, నిర్మించుకున్న వారికి రూ.5లక్షలు ఇప్పిస్తామని మాయమాటలు చెప్పి.. వేలల్లో డబ్బులు వసూలు చేశారు. కానీ ఒక్క డబుల్ బెడ్‌రూం ఇండ్లు ఇప్పివ్వలేదు. అంతేకాకుండా అక్కడక్కడ డబుల్ ఇండ్లు నిర్మించుకున్న వారికి బిల్లులూ ఇప్పివ్వలేదు. మోసపోయామని తెలుసుకున్న బాధితులు ఆందోళన చెందుతున్నారు.

డబుల్ బెడ్‌రూం ఇండ్ల మంజూరు చేయిస్తామని మండలంలోని కొందరు అక్రమార్కులు పేదల వద్ద నుంచి ఒక్కొక్కరి దగ్గర రూ.7200 నుంచి రూ.10వేల వరకు కాంట్రాక్టర్ల పేరుతో స్థానిక గ్రామాల నాయకులు డబ్బులు వసూలు చేశారు. మద్నూర్ మండలంలో దాదాపు 235 ఇండ్లు మంజూరైనట్లు అధికారుల అంచనాలను బట్టి తెలుస్తుంది. గత ప్రభుత్వ హాయంలో ఒక్కొక్కరి దగ్గర 7200 నుంచి ఒక్కొక్క ఊరిలో ఒక్కొక్క రకమైన వసూళ్లు జరిగినట్లు లబ్ధిదారుల ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ఈ రకంగా లెక్కలు వేస్తే అక్రమ వసూళ్ల సంఖ్య దాదాపు రూ.17 లక్షల నుంచి 20 లక్షల వరకు అక్రమ వసూళ్లు జరిగినట్లు తెలుస్తోంది. డబుల్ బెడ్ రూమ్ పేరుతో జరిగిన అక్రమ వసూళ్లపై నవతెలంగాణ మద్నూర్ మండలంలోని పలు గ్రామాలను సందర్శించగా అసలు విషయాలు వెలుగులోకి వచ్చాయి.

మండలంలోని పెద్దతడుగూరు గ్రామంలో ఓ లబ్దిదారుడు డబుల్ బెడ్ రూమ్ ఐదులక్షల నిధుల ఇల్లు మంజూరు కోసం ఆ గ్రామ స్థానిక నాయకులకు రూ.8 వేలు అందజేసినట్లు వాపోయాడు. ఈ గ్రామంలో మొత్తం ఐదుగురి లబ్ధిదారులకు ఇండ్లు మంజూరైనట్లు సమాచారం. ప్రతి వ్యక్తి వద్ద ఎనిమిది వేల రూపాయల చొప్పున వసూలు జరిగినట్లు సమాచారం. అయిదుగురికి డబుల్ బెడ్ రూమ్ ఇండ్లు మంజూరైనట్లు స్థానిక నాయకులు తెలపడంతో లక్షల రూపాయల అప్పులు చేసి ఇంటి నిర్మాణం చేపట్టారు. స్లాబ్ లెవెల్ వరకు ఇంటి నిర్మాణం నిర్మించుకున్నప్పటికీ ఆ లబ్ధిదారునికి ఎలాంటి బిల్లు రాకపోవడంతో రూ.8000 అందజేసిన ఆ లబ్ధిదారుడు స్థానిక నాయకులకు 'నా బిల్లు ఎందుకు రావడం లేదని ప్రశ్నించగా.. ఇదిగో వస్తుంది అదిగో వస్తుంది అంటూ కాలయాపన చేస్తున్నారు. ఆ లబ్ధిదారుని పేరు, ప్రభుత్వ రికార్డుల్లో ఎక్కడా కనిపించడం లేదని ఆవేదన వ్యక్తం చేస్తున్నాడు. రూ.8 వేలు ఇవ్వడానికి ఒకరి వద్ద రూ.10వేలు అప్పులు చేసి 14 నెలలు కావస్తుందని, ఆ డబ్బులు వడ్డీతో పెరుగుతూనే ఉన్నాయని లబ్ధిదారుడు లబోదిబోమంటున్నారు. రూ.8000 తీసుకున్న నాయకులను ఇల్లు విషయం అడిగితే 'నాకేమీ తెలియదు' అంటూ దాటవేస్తున్నారని బాధితులు చెబుతున్నారు. కాంట్రాక్టర్ల పేరుతో వేలాది రూపాయలు లబ్ధిదారుల వద్ద వసూళ్లు చేయడం లక్షలాది రూపాయలు కాంట్రాక్టర్ల జేబులు నిండాయా లేక నాయకుల జేబులు నిండాయా అర్థంకాని పరిస్థితిలో డబ్బులు చెల్లించిన బాధితులు లబోదిబోమంటున్నారు. ఇలాంటి అక్రమ వసూళ్ల పట్ల ప్రభుత్వం చర్యలు తీసుకోవాల్సిన అవసరం ఎంతైనా ఉందని మోసపోయిన లబ్ధిదారులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.



డబ్బులు తీసుకొని మోగించారు

- పోలీస్‌స్టేషన్‌లో ఫిర్యాదు చేసిన బాధితురాలు

నవతెలంగాణ-మద్నూర్

మద్నూర్ మండలంలో డబుల్ బెడ్‌రూమ్ ఇండ్ల మంజూరు కోసం ఒక్కొక్క గ్రామంలో ఒకరకంగా లబ్ధిదారుల నుంచి కాంట్రాక్టర్ల పేరుతో వేలాది రూపాయల చొప్పున అక్రమ వసూళ్లు జరిగిన వాటిపై నవ తెలంగాణ పరిశీలనాత్మకంగా పలు గ్రామాలను సందర్శించి జరిగిన అక్రమాలపైన పెద్ద మొత్తంలో లక్షలాది రూపాయల అక్రమాలు జరిగినట్టు నవతెలంగాణ పరిశీలనలతో వెలుగు చూసింది. మండలంలోని పెద్ద తడుగూర్ గ్రామానికి చెందిన షేక్ నజియా భర్త మహబూబ్ అనే మహిళ అదే గ్రామానికి చెందిన ఒక నాయకుడు ముప్పిడి వార్ శ్రీనివాస్ వ్యక్తికి దాదాపు 15 నెలల క్రితం రూ.10,000 ఇచ్చినట్లు, తీసుకున్న ఆ వ్యక్తి తనకు డబుల్ బెడ్‌రూమ్ మంజూరు చేయించలేదని తన డబ్బులు తనకు ఇవ్వమని అడుగుతే వాయిదాలు పెడుతూ తీసుకున్న డబ్బులు ఇవ్వడం లేదని డబుల్ బెడ్‌రూమ్ ఇల్లు మంజూరు కోసం తీసుకున్న వ్యక్తిపై చట్టపరమైన చర్యలు తీసుకొని న్యాయం చేయాలని శనివారం మద్నూర్ పోలీస్‌స్టేషన్లో ఫిర్యాదు చేశారు. ఈ విషయంపై మద్నూర్ పోలీసులకు నవతెలంగాణ అడిగి తెలుసుకోగా ఫిర్యాదు చేసిన మాట నిజమేనని దర్యాప్తు జరుపుతున్నట్లు తెలిపారు.